



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 168 | శుక్రవారం 05 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# భారత్ చేరుకున్న పుతిన్

- స్వయంగా ప్రధాని మోడీ స్వాగతం
- ఇరువురు నేతల ప్రైవేటు విందు సమావేశం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, డిసెంబర్ 04

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం న్యూఢిల్లీ చేరుకున్నారు. ప్రొటోకాల్‌ను పక్కనబెట్టి ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా పుతిన్‌కు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు ఒకే కారులో ప్రధాని అధికార నివాసానికి చేరుకున్నారు. ప్రధాని



మోడీ, పుతిన్‌కు ఈ రాత్రి ప్రైవేటుగా డిన్నర్ ఇవ్వనున్నారు. గతేడాది జులైలో మోడీ మాస్కోలో పర్యటించినపుడు రష్యా నేత కూడా ఇలాగే విందునిచ్చారు.

- మిగతా 2లో..

# ప్రజాస్వామ్య సాంప్రదాయానికి పాతర

- రష్యా అధ్యక్షులు పుతిన్‌తో భేటీకి ప్రతిపక్షనేతకు అనుమతి నిరాకరణ
- రాహుల్ గాంధీ ఆగ్రహం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, డిసెంబర్ 04

దేశంలో మోడీ సర్కార్ గద్దెనెక్కినప్పటి నుంచి ప్రజాస్వామ్య, పార్లమెంటరీ విలువలు, సాంప్రదాయాలపై దాడి చేస్తూ వస్తోంది. తాజాగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా ఉన్న దేశంలో ప్రజాస్వామ్య సాంప్రదాయానికి మోడీ సర్కార్ పాతర వేసింది. సాధారణంగా భారతదేశాన్ని ఎవరు సందర్శించినా, ప్రతిపక్షనేత సమావేశం నిర్వహించే సంప్రదా



యం ఉంది. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం వరకు కూడా ఇలానే జరిగింది. ఇతర దేశాల అధ్యక్షులతో,

- మిగతా 2లో..



## చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి లేవు

- తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబుది దుష్ప్రచారం అంటూ జగన్ ఫైర్
- కల్తీ నెయ్యి ట్యాంకర్లు లోపలికి వెళ్లాయా అని సూటి ప్రశ్న
- కఠిన తనిఖీల తర్వాతే టీటీడీలోకి నెయ్యి ట్యాంకర్లు అనుమతిస్తారని వెల్లడి
- దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని విమర్శ

2లో



## విద్యుత్ చార్జీలపై చంద్రబాబు మాటలు హాస్యాస్పదం

- విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న సీఎం చంద్రబాబు
- చంద్రబాబు మాటలు తీవ్ర హాస్యాస్పదం అన్న షర్మిల
- 17 నెలల్లో ప్రజలపై రూ.15,485 కోట్ల భారం మోపారని ఆరోపణ
- సర్దుబాటు ఛార్జీల భారాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్

2లో

# ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలి

- ప్రధాని మోదీతో మాట్లాడి ఆదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నా: సీఎం రేవంత్ రెడ్డి
- ఆదిలాబాద్‌లో విమానాశ్రయ పనులు ప్రారంభిస్తామని వెల్లడి
- కేంద్రం, విపక్షాలను కలుపుకుని ముందుకు సాగుతామని వెల్లడి

హైదరాబాద్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 04

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడిన తర్వాత అదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నానని, సంవత్సరం తిరిగేలోగా ఆదిలాబాద్‌లో విమానాశ్రయ పనులను ప్రారంభిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.260 కోట్లతో అభివద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, తాను రెండేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని అన్నారు. విపక్ష నేతలను కలుపుకుని తాము ముందుకు



పోతున్నామని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి విపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం

- మిగతా 2లో..



వర్షించని మేఘం, శ్రమించని మేధావి...

## ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే

- చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం
- రాష్ట్రాభివృద్ధికి కూటమి నాయకుల ఐక్యతే మూలం అని ఉద్ఘాటన
- ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

2లో


# అమరావతిలో ప్రతి భవనం ఓ అద్భుతంలా ఉండాలి

- అమరావతిని క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- గవర్నర్ నివాసం, జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణాలకు ఆమోదం
- మౌలిక వసతుల కోసం రూ.7,380 కోట్ల నాబార్డు రుణానికి అంగీకారం
- నీరుకొండపై తెలుగు వైభవ ప్రతీకగా భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం
- నిర్మాణాల్లో వేగం, నాణ్యతపై రాజీ వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 04

రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఒక 'క్రియేటివ్ సిటీ'గా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో నిర్మించే ప్రతి భవనం ప్రత్యేకంగా, విలక్షణంగా ఉండాలని, పచ్చదనంతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. రాజధాని భవనాల డిజైన్ల కోసం గతంలోనే విస్తృతమైన అధ్యయనం చేశామని సీఎం గుర్తుచేశారు.



**కీలక నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్**

అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయమైన 'లోక్ భవన్' నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. ఈ భవనాన్ని రూ.169 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. అదేవిధంగా,

- మిగతా 2లో..



## పరిశీలన తర్వాతే అనుమతులు

- మంత్రి నారా లోకేశ్
- ఎస్ఐపీబీ సమావేశంలో 31 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్
- ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించాకే అనుమతివ్వాలన్న మంత్రి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సమర్థంగా అమలు చేయాలని సూచన
- చింతా ఎనర్జీ, రిలయన్స్ వంటి సంస్థల నుంచి భారీ పెట్టుబడులు
- కొత్త పరిశ్రమల ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు

2లో

# భారత్ చేరుకున్న పుతిన్

(మొదటిపేజీ తరువాయి)

కాగా గత నాలుగేళ్ళ కాలంలో పుతిన్ తొలి పర్యటన ఇదే. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందుగా 2021 డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత ఇప్పుడే రావడం.

శుక్రవారం హైదరాబాద్ హౌస్‌లో జరిగే భారత్-రష్యా 23వ సదస్సులో ఇరువురు నేతలు పాల్గొంటారు. దానికి ముందుగా ఆయనకు ఘన స్వాగతం లభించనుంది. సదస్సు ముగిసిన తర్వాత పుతిన్ రష్యా ప్రభుత్వ ప్రసార సంస్థ అయిన ఆర్‌టి ఇండియా చానల్‌ను కొత్తగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన విందు సమావేశానికి హాజరవుతారు. అంతకుముందు రాజ్‌ఘాట్‌కు వెళ్ళి మహాత్మునికి నివాళులు అర్పించనున్నారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పడి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా పుతిన్ పర్యటన జరుగుతోంది. ఉక్రెయిన్‌పై శాంతి ఒప్పందానికి ట్రంప్ పట్టుబడుతున్న వేళ, అలాగే రష్యా నుండి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా అదనంగా భారత్‌పై సుంకాలు వేళ పుతిన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో అటు అమెరికాతో ఇటు రష్యాతో సంబంధాలను సమతూకం చేసుకోవాలని భారత్ ప్రయత్నిస్తోంది.

ఇదిలావుండగా, పెండింగ్‌లో వున్న మిలటరీ హార్డ్‌వేర్‌ను త్వరగా అందచేయాల్సిందిగా భారత్ గట్టిగా కోరుతుందని భావిస్తున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆరంభమైన తర్వాత ఈ విషయంలో అసాధారణ రీతిలో జాప్యం జరుగుతోంది. ఐదు ఎస్-400 యూనిట్లు కోసం 2018లో 500కోట్ల డాలర్ల విలువైన ఒప్పందంపై భారత్, రష్యాలు సంతకాలు చేశాయి. వీటిలో మూడు వరకు అందచేయగా, మరో రెండింటిని వచ్చే ఏడాది మధ్య నాటికి అందచేస్తారని భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ వ్యవస్థలు సమర్ధవంతంగా పనిచేశాయి. ఇంధన భద్రతపై ప్రధానంగా చర్చ జరగనుంది. సరఫరాలు నిలకడగా కొనసాగేలా వుండేందుకు రష్యా ప్రయత్నిస్తున్నప్పటికీ భారత్ కొనుగోళ్లు కొద్ది కాలం పాటు తగ్గవచ్చని భావిస్తున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కావ్ వ్యాఖ్యానించారు. పుతిన్, మోడీ సమావేశానికి ముందుగానే ఇరు దేశాల రక్షణ మంత్రులు సమావేశమై కీలకమైన మిలటరీ హార్డ్‌వేర్‌పై చర్చలు జరుపుతారని భావిస్తున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధంపై అమెరికా తాజాగా జరిపిన దౌత్యచొరవల గురించి పుతిన్, మోడీకి తెలియచేస్తారని భావిస్తున్నారు.

# ప్రజాస్వామ్య సాంప్రదాయానికి పాతర

(మొదటిపేజీ తరువాయి)

నేతలతో ప్రతిపక్ష నేతల భేటీలు జరగడం సర్వసాధారణం. ఇతర దేశాల నేతలు భారతదేశంతో పర్యటించినప్పుడు, అలాగే ప్రతిపక్ష నేతలు ఇతర దేశాల్లో పర్యటించినప్పుడు ఆయా దేశాల నేతలతో ప్రతిపక్ష నేత భేటీ అవుతుంటారు. అంతేకాకుండా అది ఎప్పటి నుంచో వస్తోన్న ప్రజాస్వామ్య సాంప్రదాయం. ఇప్పుడు మోడీ ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష నేతలను కలవవద్దని ఇతర దేశాల నేతలకు, ప్రముఖులకు చెప్పింది" అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సాధారణంగా, విదేశాల నుంచి వచ్చే ఎవరైనా ప్రతిపక్ష నాయకుడిని కలవడం ఒక సంప్రదాయం. అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల కాలంలో కూడా ఇది జరిగింది. కానీ నేడు, విదేశీ ప్రముఖులు, లేదా నేను విదేశాలకు వెళ్ళినప్పుడు, ప్రతిపక్ష నాయకుడిని కలవవద్దని ప్రభుత్వం వారికి సలహా ఇస్తుంది. ఈ విషయాన్ని మాకు ఆయా దేశాల నేతలే చెప్పారు"అని విమర్శించారు. "మాకు అందరితో సంబంధాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకులు భిన్నమైన దృక్పథాన్ని కలిగి ఉంటారు. ఇది కేవలం ప్రభుత్వం మాత్రమే కాదు. ప్రతిపక్షం బయటి నుంచి వచ్చే వారిని కలవాలని ప్రభుత్వం కోరుకోవడం లేదు. మోడీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నియమాన్ని పాటించవు. ఇది వారి అభద్రత" అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై కాంగ్రెస్ నేత శశి థరూర్ స్పందిస్తూ "ప్రతిపక్ష నేత తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించాలని నేను భావిస్తున్నాను" అని అన్నారు. "ప్రజాస్వామ్యంలో దేశాన్ని సందర్శించే ప్రముఖులు అందరినీ కలవడం మంచిది. ఇది ఒక ముఖ్యమైన సందర్శన అని నేను భావిస్తున్నాను. రష్యా, చైనా, అమెరికాలతో మన దేశం అనేక ముఖ్యమైన ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించాల్సిన అవసరం ఉంది. నిబంధనలను నిర్ణయించడానికి మనకు సార్వభౌమ స్వయంప్రతిపత్తి ఉండాలి. ఆ స్ఫూర్తితో మనం రష్యా, యూఎస్, చైనాతో వేర్వేరు సమయాల్లో మంచి సంబంధాలను కొనసాగించామని, భిన్నమైన ప్రాధాన్యతను కలిగి ఉన్నామని నేను నమ్ముతున్నాను.. ప్రతిపక్ష నేత తన అభిప్రాయంపై ప్రభుత్వం స్పందించాలని నేను భావిస్తున్నాను" అని అన్నారు.

## పరిశీలన తర్వాతే
# అనుమతులు

**- మంత్రి నారా లోకేశ్ - ఎస్ఐపీబీ సమావేశంలో 31 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్ - ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించాకే అనుమతివ్వాలన్న మంత్రి - స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సమర్థంగా అమలు చేయాలని సూచన - చింతా ఎనర్జీ, రిలయన్స్ వంటి సంస్థల నుంచి భారీ పెట్టుబడులు - కొత్త పరిశ్రమల ద్వారా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు**

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 04**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో 31 కంపెనీల పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ అధికారులకు కీలక సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "పరిశ్రమల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ప్రభుత్వ, కంపెనీల సమయం వృధా కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన 31 కంపెనీల ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పాల్గొనగా, మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్‌గా హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## ఎన్నికలు వచ్చినప్పుడే
# రాజకీయాలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు తాము ప్రతిపక్షాలతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించానని, దేశంలోని ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహకరించుకుని ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తాను కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావొచ్చు.. కానీ కేంద్రం సహకారంతో ముందుకు సాగాలని, అందుకే మోదీతో మాట్లాడిన తర్వాత విమానాశ్రయంపై ప్రకటన చేస్తున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. ఎర్రబస్సు కష్టమనుకున్న ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు తీసుకు వచ్చి, పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే రెండు నెలల్లో అభివృద్ధి ప్రణాళికతో మళ్లీ వస్తానని, అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆదిలాబాద్‌ను ఆదర్శ జిల్లాగా చేస్తానని అన్నారు. కన్నతల్లితో సమానమైన సోనియా గాంధీ ఆశీర్వాదం తీసుకుని తాను ఇక్కడకు వచ్చానని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో సున్నపు గనులు ఉన్నాయని, కాబట్టి ఇక్కడకు పరిశ్రమను తీసుకువచ్చి వ్యాపార కేంద్రంగా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తామని అన్నారు. విద్య, నీటి పారుదల విషయంలో ఆదిలాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సిద్ధమని, కానీ ఎక్కడ నిర్మించాలో జిల్లా ప్రజాప్రతినిధులు కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. ఆదిలాబాద్‌కు విశ్వవిద్యాలయం ఇచ్చే బాధ్యత నాదే, కానీ ఎక్కడ కావాలో మీరే నిర్ణయించుకోండని అన్నారు. తన ఆలోచన మేరకు ఇంద్రవెల్లి బాగుంటుందని, అయితే ఇది తన సూచన మాత్రమేనని, నిర్ణయం కాదని స్పష్టం చేశారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నారు కాబట్టే మన వద్ద రెండేళ్లుగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, పంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు.

## వర్షించని మేఘం, శ్రమించని మేధావి...
# ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 04**

కూటమిలోని మూడు పార్టీల నాయకుల ఐక్యతే రాష్ట్ర ప్రగతికి మూలమని, ఇదే స్ఫూర్తి మరో 15 ఏళ్ల పాటు కొనసాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నాయకుల మధ్య చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్‌లు ఉంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "వర్షించని మేఘం, శ్రమించని మేధావి ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే. అలాగే, కూటమి ప్రభుత్వానికి ఇంతటి ప్రజాబలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తేలేకపోతే మన పదవులన్నీ నిష్ప్రయోజనమే" అని అన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పుల కోసమే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ప్రారంభించామని వివరించారు. ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని గుర్తుచేశారు. "ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా నాకు పదోన్నతి విలువ తెలుసు. అందుకే ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**

కూటమిలోని మూడు పార్టీలకు విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ... రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు అనే ఉమ్మడి లక్ష్యంతో అందరం ఒక గొడుగు కిందకు చేరామని పవన్ అన్నారు. "మన మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, కమ్యూనికేషన్ గ్యాప్‌లు సహజం. కూర్చుని మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. చిన్నగా మొదలైన మన కూటమి, ఈరోజు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో బలమైన శక్తిగా నిలిచింది. మన ఐక్యత వల్లే నామినేటెడ్ పదవులు ఇవ్వగలుగుతున్నాం. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు శ్రమిస్తే రాష్ట్రానికి సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

**పదవి బాధ్యత, అలంకారం కాదు**

గత ప్రభుత్వ పాలనను ప్రస్తావిస్తూ, "శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటివరకు దొరికింది కేవలం 10 శాతం సంపదే. దాని విలువే వేల కోట్లు ఉంటే, ఇక దొరకని సంపద విలువ ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇలాంటి అవినీతిని అరికట్టి, బలహీనుల గొంతుకగా మనం నిలవాలి" అని పిలుపునిచ్చారు.

నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునే ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వబోమని గత పాలకులు బెదిరించారని, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేయాలని చూశారని విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లోనూ జనసేన కార్యకర్తలు ప్రాణాలకు తెగించి నిలబడ్డారని అభినందించారు. "సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడమే జనసేన లక్ష్యం. కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని గౌరవిస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'స్వచ్ఛరథాల'ను పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తెప్పించిన ఈ వాహనాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో ప్రతి భవనం
# ఓ అద్భుతంలా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆరూ.165 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. వీటితో పాటు 2024-25 వార్షిక గణాంకాల నివేదికలను కూడా అథారిటీ ఆమోదించింది. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల భారీ రుణాన్ని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలోని సీఆర్డీఏ అథారిటీ అంగీకారం తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని జాతీయ రహదారి-16తో అనుసంధానించే పనుల కోసం రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

**నీరుకొండపై తెలుగు వైభవం.. ఎన్టీఆర్ విగ్రహం**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని, వైభవాన్ని చాటిచెప్పేలా నీరుకొండ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది కేవలం ఒక విగ్రహంగా కాకుండా, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల జీవిత విశేషాలు, రాష్ట్ర వనరులను ప్రతిబింబించే ఒక చారిత్రక కట్టడంగా నిలవాలన్నారు. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉత్తమ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇది తెలుగు ప్రజలందరి ప్రాజెక్టుగా, వారి భాగస్వామ్యంతోనే నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**నిర్మాణాల్లో వేగం, నాణ్యత ముఖ్యం**

ప్రస్తుతం రాజధాని పరిధిలో 85 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ భవనాలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉద్యోగుల నివాస సముదాయాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సీఆర్డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు దేవుడంటే
# భయం, భక్తి లేవు

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 04:** తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. దీనిని పూర్తిగా దుష్ప్రచారంగా అభివర్ణించిన ఆయన, దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. దేవుడంటే భక్తి, భయం లేని చంద్రబాబు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "కల్తీ నెయ్యి ఆరోపణలు ఉన్న ఆ ట్యాంకర్లు ప్రసాదం తయారుచేసే పోటులోకి వెళ్లాయా? అందుకు మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా?" అని సూటిగా ప్రశ్నించారు. టీటీడీలోకి వచ్చే ప్రతి నెయ్యి ట్యాంకర్‌ను కఠినమైన తనిఖీలకు గురిచేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఏబీఎల్ సర్టిఫికేషన్ ఉన్నప్పటికీ, టీటీడీ సొంత ల్యాబ్‌లో కూడా పరీక్షలు పాస్ అయితేనే ఆ నెయ్యిని వినియోగానికి స్వీకరిస్తారని వివరించారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించని ట్యాంకర్లను వెనక్కి పంపడం ఒక సాధారణ ప్రక్రియ అని జగన్ తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో 17 సార్లు, తమ ప్రభుత్వ హయాంలో 18 సార్లు ట్యాంకర్లను తిప్పి పంపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇంతటి పటిష్టమైన భద్రతా, నాణ్యతా ప్రమాణాలు అమల్లో ఉండగా కల్తీ జరిగిందని ఎలా అంటారని నిలదీశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే పవిత్రమైన ప్రసాదంపై ఆరోపణలు చేస్తున్నారని జగన్ అన్నారు.

## విద్యుత్ చార్జీలపై
# చంద్రబాబు మాటలు హాస్యాస్పదం

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 04**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ ఛార్జీలపై చేసిన వ్యాఖ్యలను ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు చెప్పడం ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్ అని ఆమె ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై వేల కోట్ల భారం మోపిందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "విద్యుత్ చార్జీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు తీవ్ర హాస్యాస్పదం. బిల్లుల మోతతో ఒకపక్క వాతలు పెడుతున్నారు. సర్దుపోటుతో గుండెపోటు తెప్పిస్తున్నారు. షాకుల మీద షాకులు ఇస్తూ ఇల్లు గుల్ల చేస్తున్నారు. మరోపక్క ఛార్జీలు పెంచమని తేనె పూసిన కత్తి మాటలు చెప్తున్నారు.

17 నెలల కూటమి పాలనలో ప్రజలపై మోపిన అధిక ఛార్జీల భారం రూ.15,485 కోట్లు. వచ్చే రెండేళ్ల పాటు ట్రూ అప్ ప్రజల నెత్తిన పెను భారమే. యూనిట్ కు అదనంగా 40 పైసలు చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తూ కూడా... ఛార్జీలు పెంచను, మాటమీద కట్టుబడి ఉన్నాం అంటూ చంద్రబాబు చెబుతున్న మాట ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్. ఇచ్చిన మాట మీద నిలబడే తత్వమే చంద్రబాబుకు ఉంటే, ఛార్జీల భారం ప్రజలపై పడొద్దనే చిత్తశుద్ధి ఉంటే, వెంటనే సర్దుబాటు భారం రూ.15,485 కోట్లు రద్దు చేయండి. ట్రూ అప్ పేరుతో ఇప్పటి వరకు వసూలు చేసిన 3 వేల కోట్లను ప్రజలకు ట్రూ డౌన్ రూపంలో తిరిగి చెల్లించండి. అమలవుతున్న ఛార్జీలలో 30 శాతం తగ్గింపు వెంటనే అమలు చేయండి" అంటూ షర్మిల డిమాండ్ చేశారు.

## ఘనంగా ఘంటసాల 103వ జయంతి



**రాయచోటి-సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** రాయచోటి పట్టణంలోని శ్రీకృష్ణ జనరల్ సంగీత శిక్షణాలయం లో గురువారం అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాకారులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ప్రముఖ చిత్రకారుడు, నటుడు, రచయిత, దర్శకుడు ఎస్. అభినయ్, రంగస్థలం కళాకారుడు తుమ్మల హరినాథ్‌లు మాట్లాడుతూ ఆమరగాయకుడు, భారతీయ నేపథ్య గాయకులు సంగీత దర్శకుడు ఘంటసాల భగవద్గీత, భక్తి గీతాలతో పాటు జానపదము ,రంగస్థలం, సినీ గీతాలను ఆలపించిన ప్రేక్షకులను మైమరిపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం ఘంటసాల పాడిన సినీ నేపథ్య గీతాలను కళాకారులు సంగీత వాయిద్యాల నడుమ ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దర్శకులు, గురువు రామకృష్ణ, శ్రీ కృష్ణ సంగీత శిక్షణా లయం హార్మోనిస్ట్ సురేష్ బాబు, నాగభూషణ, గంగాధర, పెంచలయ్య, నాగభూషణం సి వి రమణ, రెడ్డయ్య, మల్లికార్జున, వీరనాగయ్య,వెంకటసుబ్బయ్య, శ్రీరాములు, రాంబాబు, రిటైర్డ్ టీచర్ కృష్ణయ్య, శ్రీధర్, రమణ, నాగయ్య, సురేంద్ర, అమరేశ్వర, తపలిస్ట్‌లు వెంకటేశ్వర్లు, రామాంజనేయులు తదితర కళాకారులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ హోటల్ అసోసియేషన్ సభ్యులు

### - ఎస్.ఎస్ ప్యాలెస్ రమణకు ఘన సత్కారం





**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిని బుధవారం నాడు విజయవాడలోని ఆయన ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ హెూటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రటరీ ఎస్ ఎస్ ప్యాలెస్ కలమడి రమణ, లీగల్ అడ్వైజర్ సూరిబాబు, విజయనగరం వాసు, అనిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హెూటల్ పరిశ్రమ అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు వ్యాపార హెూటల్ పరిశ్రమ అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు వ్యాపార స్థిరత్వం దృష్ట్యా రాత్రి 12:00 వరకు హెూటల్స్ టైమింగ్ పొడిగించాలని వారు కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర ప్రెసిడెంట్ జనకుల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ శేషయ్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ తలారి పెద్దయ్య హెూటల్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.ఎస్ ప్యాలెస్ కలమడి రమణను ఘనంగా సత్కరించారు.

## మహిళలకు రక్షణ కవచం..... శక్తి యాప్...!

### - నాలుగో పట్టణ ఎస్ఐ ప్రసాద్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించు కోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని నాలుగవ పట్టణ ఎస్సై ప్రసాద్ తెలిపారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురంలోని తేజ జూనియర్ కళాశాలలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్, అనంతపురం శక్తి టీం సభ్యులు మాట్లాడుతూ.... ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుం దన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషా ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. అనంతరం వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ తయారు చేసిన పోస్టర్లను కళాశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.



# ప్రాణాలతో చెలగాటం....

- పెట్రేగుతున్న ఆకతాయిల బైక్ స్టంట్స్
- బైపాస్‌లలో యువత బైక్ స్టంట్లు
- రాత్రులు బైపాస్లో బైక్ రేస్లు..?
- నగరంలో బైక్ శబ్దాలతో హోరెత్తిస్తున్న ఆకతాయిలు
- కంపెనీ సైలెన్సర్లు తీసేసి ఫిల్టర్లను అమర్చుకుంటున్న పోకిరీలు
- శబ్దానికి వృద్ధులకు హార్ట్ స్ట్రోక్ గండం ఎక్కువ..

రాకెట్ లా స్పీడ్.. హీరోల్లా బైక్స్‌పై స్టంట్లు.. అదో సాహసంలా భావిస్తున్నారు యువత. తీరా ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులకు శోకాన్ని మిగుల్చుతున్నారు. ఈ తరహా సంస్కృతి ఇటీవల జిల్లాలో కూడా పెరగటం కలవరం కలిగిస్తోంది. ....





.అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:

పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నా. కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఆకతాయిల అల్లరి ఆగడం లేదు. ముఖ్యంగా చేతిలో స్పోర్ట్స్ బైక్, బుల్లెట్ ఉంటే చాలు.. తామే హీరోలం అన్నట్టు రెచ్చిపోతున్నారు. తాజాగా బైపాస్లో బైక్ రేసర్లు చేస్తున్న హల్ చల్ వైరల్ గా మారింది. బైపాస్లో రాయ్యమంటూ దూసుకెళ్తూ వాహనదారులకు దడపుట్టిస్తున్నారు. స్టంట్లు చేస్తూ భయపెడుతున్నారు. కుర్రకారు దూకుడుతో ఇతరులకు కష్టాలు తప్పడం లేదు. ముఖ్యంగా కొందరు పోకిరీ బ్యాచ్ రేసింగ్ పేరుతో ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఇటీవల బైక్ స్టంట్ల ద్వారా కొందరు ప్రాణాలు తీసుకుంటే.. మరికొందరు ఇతరుల ప్రాణాలు బలిగొన్నారు. అయినా కొందరి యువతలో మార్పు రావడం లేదు. తాజాగ నగర పట్టణ శివారు బైపాస్లో బైక్ రేసర్లు రెచ్చిపోయారని స్థానికులు చెబుతున్నారు. ఒకప్పుడు శివారు ప్రాంతాలకే పరిమితమైన బైక్ రేసింగ్లు.. ప్రస్తుతం పట్టణ ప్రధానరహదారులపై నిర్వహిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. అక్కడికే వారి దూకుడు పరిమితం కాలేదు.. ఇప్పుడు కర్ణాటక దగ్గర్లో ఫైవర్ను సెంటర్ పాయింట్గా చేసుకున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. అనంతపురం జాతీయ రహదారిపై అర్ధరాత్రి బైక్ రేస్ లతో యువకులు హల్ చల్ చేస్తున్నారని స్థానికులు చెపుతున్నారు. హైదరాబాద్ బెంగళూరు లాంటి మహానగరాల్లోనే కాకుండా, అనంతపురం జిల్లా సెంటర్ పాయింట్ కూడా బైక్ రేసింగ్ కల్చర్ పెరిగిపోతున్నాయి. ఇకనుండి ఎవరైనా ఈ తరహా చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపిస్తే కానీ వారికి కళ్లెం వేయాలెం అంటున్నారు జిల్లా వాసులు.

**ఆకతాయిల బైకుల శబ్దాల హోరు**

వైల్బర్, కాక్టైల్ షార్మర్, డాల్ఫిన్, మెగాఫోన్, టెయిల్ గన్నర్.. ఈ పేర్లు ఏంటో తెలుసా? బైక్లకు అమర్చే సైలెన్సర్లు. ధర అధికం.. వచ్చే శబ్దం కర్ణ కఠోరం.. ఆరోగ్యానికి హానికరం.. వీటి వాడకం చట్ట విరుద్ధం అయినా పెడచెవిన పెడుతున్నారు. యువత.. పట్టుబడితే అపరాధం... తీరు మారకుంటే శిక్ష ఖాయం అన్నా డోంట్ కేర్ అంటున్నారు. సరికొత్త సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దానికి యువత ఆకర్షితులవుతున్నారు. విభిన్నశబ్దంతో రోడ్డెక్కి చుట్టుపక్కలవారి గుండెల్లో అలజడి రేపుతుండడం వృద్ధులకు హార్ట్ స్ట్రోక్ వస్తుంది అని వైద్య నిపుణులు చెపుతున్నారు.

**చట్టంలో ఏముంది..?**

ఒక వాహనం నిర్ణీత డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్ద కాలుష్యం సృష్టిస్తే అది మోటారు వాహనాల చట్టం ప్రకారం నేరం.

నిబంధనలకు విరుద్ధంగా శబ్ద కాలుష్యం సృష్టించే వాహనంపై ఎంవీఐ యాక్టు 1988 సెక్షన్ 190(2) ప్రకారం పోలీసులతో పాటు రవాణాశాఖ అధికారులు కేసు నమోదు. చేయవచ్చు. సంబంధిత వాహనచోదకుడికి జరిమానాతో పాటు కేసు నమోదు చేస్తారు.

# ఇకనుండి మీ మొబైల్ -మీ ఇంటికి.....!

**- రూ.2.13 కోట్లు విలువ చేసే 1025 మొబైల్ ఫోన్లను బాధితులకు ఇళ్ల వద్దే అందజేత**

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** ప్రజల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి వాటిని నేరుగా యజమానులకు చేరవేయాలనే లక్ష్యంతో రూపొందించిన "మీ మొబైల్ - మీ ఇంటికి" అనే ప్రత్యేక ప్రజాహిత కార్యక్రమాన్ని ఈరోజు లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ నూతనంగా జిల్లా పోలీసు కార్యాలయం నుండీ ప్రారంభించారు. అనంతరం... జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అందజేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. జిల్లాలోని 42 పోలీసు స్టేషన్ల పరిధుల్లో ప్రజలు పోగొట్టుకున్న 1025 మొబైల్ ఫోన్లను యజమానుల ఇళ్ల వద్దకే ఆయా గ్రామ/వార్డులకు ప్రత్యేకంగా కేటాయించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్‌లు ఆయా ఎస్సైలు వెళ్లి అందజేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లపై ప్రజలు CHATBOT లేదా CEIR ల ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి, IMEI ఆధారిత ట్రాకింగ్, టెక్నికల్ పరిశోధన, సైబర్ విభాగం సహకారంతో మొబైల్ ఫోన్లను గుర్తించి తిరిగి స్వాధీనం చేస్తున్నామని... ప్రజల ఆస్తి రక్షణ, భద్రత సమకూర్చడం పోలీసుల అత్యున్నత బాధ్యత అన్నారు. కొత్తగా ప్రారంభించిన "మీ మొబైల్ - మీ ఇంటికి" కార్యక్రమం ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా, నమ్మకంగా సేవలను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సేవ, భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# బాల్య వివాహ రహిత జిల్లాను చేయడమే లక్ష్యం



**నెల్లూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 04 :** బాల్య వివాహ రహిత జిల్లా గా నెల్లూరు జిల్లాను చేయడమే లక్ష్యము మన అందరి బాధ్యత అని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిని బి.హేనాసుజన్ తెలిపారు. నెల్లూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రాంగణంలో బాల్య వివాహ రహిత భారత్ కోసము100 రోజుల అవగాహన కార్యక్రమం ను భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్' 100 రోజుల అవగాహన కార్యక్రమము సందర్భంగా, నేడు మండల / జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశం వెబ్ టెలికాస్ట్ ద్వారా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, సి డి పి ఓ లు, సూపర్వైజర్లు, ఏ డబ్ల్యూ డబ్ల్యూలు, పోలీసులు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ , డిఎం హెచ్ ఓ, మెప్మా, డి ఆర్ డి ఏ అధికారులు, వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ప్రతి నిధులు తదితర స్టేక్ హెూల్డర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న అందరూ బాల్య వివాహ నిర్మూలనకు కట్టుబడి ఉండేందుకు ప్రత్యేక చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ ప్లేడ్జ్ చేయడం జరిగింది. ప్రతి శాఖ తమ పరిధిలో బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ సాధికారిక అధికారిన బి హేన సుజన్ మాట్లాడుతూ బాల్య వివాహం చట్టవిరుద్ధమని,ఇది పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తుందని, ప్రతి గ్రామం, వార్డులో మానిటరింగ్ను మరింత బలోపేతం చేయాలని, స్కూల్ డ్రాప్వట్స్, టినేజ్ ప్రెగ్నెన్సీలు,లేకుండా చూడాలని స్టేక్ హెూ ల్డర్లు తమ శాఖా స్థాయి చర్యలు, అవగాహన కార్యక్రమాలు, పాఠశాలలు, గ్రామాలు, ఐ సి డి ఎస్ కేంద్రాల్లో చేపట్టాల్సిన ప్రత్యేక కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకున్నారు..ఈ కార్యక్రమానికి100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశం ద్వారా జిల్లా స్థాయిలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ లక్ష్య సాధనకు సమన్వయ చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ వి అనురాధ , జిల్లా బాలల సంరక్షణ అధికారి బి సురేష్, నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అరుణ, నెల్లూరు ప్రాజెక్టు సూపర్వైజర్స్ ఐసిపిఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## డివిజనల్ అభివృద్ధి అధికారి నూతన కార్యాలయం ప్రారంభం

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి**





**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** పులివెందులలో డివిజనల్ అభివృద్ధి అధికారి నూతన కార్యాలయంను పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పులివెందుల మున్సిపాలిటీలోని మినీ సెక్రటరియేట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి డివోషనల్ డెవలప్మెంట్ ఆఫీస్ నూతన కార్యాలయాన్ని గురువారం నాడు పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఆఫీసులోకి ప్రవేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం కోసం మరియు ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. డివిజనల్ స్థాయి అభివృద్ధి పనుల పర్యవేక్షణ ఇకపై మరింత సులభతరం అవుతుందని మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశిభూషన్ రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు ఆర్డీవో చిన్నయ్య, రెవిన్యూ అధికారులు మరియు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం ప్రారంభం

**- ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి**






**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచా యతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ డివిజనల్ అభివృద్ధి అధికారి డి డిఓ కార్యాల య ప్రారంభోత్సవం గురువారం పులివెందుల డివిజన్‌లో ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాన్ని (వర్చువల్) ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి–పంచాయతీరాజ్ వ్యవస్థలను మరింత బలపరచడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, అభివృద్ధి కార్యక్రమాల పర్య వేక్షణను మరింత సమర్థవంతం చేయడంలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషించనుంది. ఈ ప్రాముఖ్యమైన కార్యక్రమంలో పులివెందుల ప్రజలకు మరో అడుగు అభివృద్ధి దిశగా నిలుస్తుంది. తెలిపారు. ఈ కార్యక్ర్మంలో ఆర్డీవో చిన్నయ్య, కూటమి నాయకులు శశిభూషణ్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంపై ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీ





**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** పులివెందుల అంకాలమ్మ పేట, భారతి వీధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గురువారం పరిశీలించారు. వాటిలో భాగంగా చిన్నారులకు అందించాల్సిన ఆహారం, సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అవకతవకలు జరగకుండా పూర్తి బాధ్యతతో కేంద్రాన్ని నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత మెరుగుపర్చాలని, పిల్లలు లేని చోట చేర్పించేందుకు ప్రత్యేక దృష్టిసారించాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంచార్ సాథి యాప్ వివాదం...

**- ప్రభుత్వం ఆదేశాన్ని ఎందుకు వెనక్కి తీసుకుంది?**
**- డా. ముచ్చుకోట. సురేష్ బాబు**



**అనంతపురం – సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథి అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పనిసరిగా ప్రీ–ఇన్‌స్టాల్ చేయాలనే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బుధవారం వెనక్కి వెళ్లింది. గోప్యతా భయం, ప్రభుత్వ నిఘా ఆందోళన, ప్రతిపక్ష వ్యతిరేకత టెక్ కంపెనీల అసంతృప్తిని ఎదుర్కొన్న తర్వాత ఈ అరుదైన విధాన మార్పు చోటుచేసుకుంది. సంచార్ సాథి యాప్ ఏమి చేస్తుంది అని స్మార్ట్ ఫోన్ వినియో గదారులు తెలుసుకోవాల్సిన విషయం. రెండు సంవ త్సరాల క్రితం ప్రారంభించబడిన సంచార్ సాథి, ప్రజల కోసం రూపొందించిన టెలికాం సెక్యూరిటీ యాప్‌గా ప్రభుత్వం పేర్కొంటుంది. ఈ యాప్ ద్వారా వినియో గదారులు తమ మొబైల్ ఫోన్లు పోయినప్పుడు లేదా దొంగిలించబడినప్పుడు ఐయంఈఐ ఆధారంగా ట్రాక్ చేసి బ్లాక్ చేయవచ్చు. తమ పేరుతో ఎన్ని మొబైల్ కనెక్షన్లు నమోదయ్యాయి. మోసపూరిత నంబర్లను గుర్తించి రద్దు చేయవచ్చు, అనుమానాస్పద కాల్స్‌ను రిపోర్ట్ చేయవచ్చు, అలాగే వాడిన ఫోన్లు కొనుగోలు చేసే ముందు అవి నిజమైనవేనా అని ధృవీకరించవచ్చు. ఇప్పటి వరకు ఈ యాప్ 1.4 కోట్ల సార్లు డౌన్‌లోడ్ చేయబడిందని, 42 లక్షలకుపైగా దొంగిలించబడిన ఫోన్లను బ్లాక్ చేయడంలో మరియు 3 కోట్లకు పైగా మోసపూరిత మొబైల్ కనెక్షన్లు నిలిపివేయడంలో సహాయపడిందని ప్రభుత్వం చెబుతోంది. నవంబర్ 28న జారీ చేసిన ఆదేశం ప్రకారం ఆపిల్, శాంసంగ్, షియోమీ వంటి కంపెనీలు భారత్‌లో అమ్మే ప్రతి కొత్త ఫోనులో ఈ యాప్‌ను తప్పనిసరిగా ప్రీ–ఇన్‌స్టాల్ చేయాలి. ఈ యాప్ మొదటిసారిగా ఫోన్ ఆన్ చేసేటప్పుడు కనిపించాలి, పనిచేయాలి, వినియోగదారులు దీన్ని తొలగించు లేనట్లుగా ఉండాలని ఆదేశించింది. ఇప్పటికే తయారైన ఫోన్లకూ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ల ద్వారా యాప్‌ను చేరవేయాలని సూచించారు. ఐయంఈఐ టాంపరింగ్ పెరుగుతుండటంతో నేరస్థుల గుర్తింపు కష్టమవు తుందని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని సమర్థించింది. ఈ ఆదేశాలు వివాదాస్పదంగా తయారయ్యాయి. ఈ ఆదేశం బహిర్గతం కావడంతో గోప్యతా నిపుణులు, సివిల్ సొసైటీ సంస్థలు, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా స్పందించాయి. ప్రభుత్వం తొలగించలేని యాప్‌ను తప్పనిసరిగా పెట్టడం రాజ్యాంగానికి విరుద్ధం అని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. ఐటీ నిపుణులు ఇది నిఘాకు మార్గం సుగమం చేస్తుందని హెచ్చరించారు. ఆపిల్ గోప్యతా సమస్యల కారణంగా ఈ ఆదేశానికి అనుగుణంగా వ్యవహ రించబోమని సంకేతాలు ఇచ్చింది. ఇదే సమయంలో కొత్త టెలికాం సైబర్ సెక్యూరిటీ నిబంధనల కింద వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లపై కొత్త పరిమితుల కారణంగా ప్రభుత్వం మరింత విమర్శలను ఎదుర్కొంటోంది. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వంటి సంస్థలు ఈ ఆదేశాన్ని పారదర్శకత లేని, అధిక జోక్యంతో కూడిన చర్యగా పేర్కొన్నాయి. ఆందోళనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా పార్లమెంటులో మాట్లాడుతూ “స్నూపింగ్ అసాధ్యం, ఎప్పటికీ జరగదు” అని అన్నారు. యాప్ ప్రజలను సైబర్ మోసాల నుంచి రక్షించడానికి ఉద్దేశించబడిందని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయాన్ని పునర్ విమర్శించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సూచించారు. బుధవారం సాయంత్రానికి డిఓటి ఆదేశాన్ని అధికారికంగా వెనక్కి తీసుకుంది. స్వచ్ఛందంగా యాప్ డౌన్‌లోడ్‌లు ఒక్కరోజులోనే 6 లక్షలకు పెరగడంతో బలవంతపు ప్రీలోడ్ అవసరం లేదని డిఓటి పేర్కొంది. పౌర ప్రజా సంఘాలు, సైబర్ సెక్యూర్టీ నిపుణులు, విపక్షాలు విమర్శలతో ప్రభుత్వం సంచార్ సాథిపై వెనక్కి తగ్గింది. ఇదే సమయంలో భారత నియంత్రణ వ్యవస్థలో అనిశ్చితి పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఏడాది ల్యాప్‌టాప్ దిగుమతుల లైసెన్సింగ్ విధానాన్ని పరిశ్రమ వ్యతిరేకత నేపథ్యంలో ప్రభుత్వం ఉపసంహరించు కోవడం తరువాత ఇది రెండవ ప్రధాన అంశం వెనక్కి వెళ్లడం. ప్రభావంపై సరైన విశ్లేషణ లేకుండా ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవడం ఆందోళనకరమని నిపుణులు చెబుతున్నారు. ప్రీ–ఇన్‌స్టాలేషన్ ఆదేశం ఉపసంహరించుకున్నప్పటికీ, కొత్త టెలికాం సైబర్ సెక్యూరిటీ నిబంధనల కింద డిఓటి అధికారాల పరిమితి, ఏఐ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ పాత్ర, మరియు భద్రత–గోప్యత మధ్య సమతుల్యత వంటి సమస్యలపై చర్చ కొనసాగుతోంది. సంచార్ సాథి వివాదం, పౌరుల ఫోన్లలో తప్పనిసరి ప్రభుత్వ యాప్‌లపై ప్రజల ప్రతిఘటనకు ఒక ముఖ్య ఉదాహరణగా నిలిచింది. ఈ వివాదం ఇక్కడితో ముగిసిందా అన్న ఆలోచన వినియోగదారులను ఇంకా సంకోచ స్థితిని ఎదుర్కుంటున్నారు.

# సాయినాధునికి విశేష పూజలు

**- ఆలయ అభివృద్ధికి సహకరించండి**
**- ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య**



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు మొట్ట మొదటగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయి నాధునికి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాం గణం దీపాలంకరణలతో మొ క్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయి నాధునికి కాకడ హారతి పంచా మృతాభిషేకం, సహస్ర నామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయం సాయంకాలం దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు ఎందుకున్నారు. అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి**

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపు నిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నేరం..

**- శిక్ష తప్పదు**
**డాక్టర్ అరుణ**






**గుంతకల్లు –సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** గురువారం శ్రీ శ్రీనివాస్ రెవెన్యూ జనరల్ డివిజనల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గుంతకల్ మండలం రూరల్, అర్బన్ అంగన్వాడీ కార్యకర్తలకు గర్భస్థ లింగ పెండ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని శ్రీ సర్వేపల్లి రాధా కృష్ణ మున్సిపల్ హై స్కూల్‌లోనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ, డాక్టర్ రఘు నందన్, వేణుగోపాల్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మలు పాల్గొన్నారు. ప్రస్తుతం నేటి సమాజంలో అమ్మాయి యొక్క ప్రాధాన్యత క్రమాన్ని మరియు వారి భాగస్వామ్యాన్ని గుర్తుపెట్టుకొని సమాజంలో జరుగుతున్నటువంటి లింగ నిర్ధారణ నేరమని ప్రజలకు తెలియజేయాలని అంగన్వాడీ కార్యకర్తల భాగస్వామ్యం మరియు సమన్వయంతో మీరందరూ సహకరించినట్లయితే మనం ఏదైతే కల్చరల్ అంబాసిడర్ అనుకుంటున్నాము, వారిని సమాజంలోనే ఉండేట్టుగా చేయొచ్చు ఒక తప్పును కరెక్ట్ చేసే పరిస్థితి మీ వద్దనే ఉందని తప్పు జరిగిన తర్వాత ఏమి చేయలేం కనుక మీ సహకారం క్వాలిటీ ఉండాలని ఆడైనా మగైనా ఒకే ఆర్డర్లో ఒకే పద్ధతిలో పెంచాలని ఇద్దరు సమానమేని ప్రతి తల్లి తండ్రి తో మాట్లాడి వారితో ఆడ మగ సమానమైన అవగాహన కలిగించాలని ఈ అవగాహన కోసం లైన్ డిపార్ట్మెంట్స్ కోఆర్డినేషన్ కోపరేషన్ సపోర్టు తీసుకొని సమాజంలో ఇన్స్పిరేషన్ గా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం స్కూల్ డ్రాప్ అవుట్ చిల్డ్రన్స్ లేదా అనైతికంగా ఎవరైనా అబార్షన్స్ చేసుకున్నట్లయితే వెంటనే తెలియజేయాలని కఠినంగా వ్యవహరించాలని ప్రస్తుత సమాజంలో ఇంకా లింగ నిర్ధారణ చేస్తూ సమాజాన్ని దిగజారిస్తున్నారని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎక్కడైనా లింగనిర్ధారణ జరిగినట్లయితే లేదా అటువంటి ఆలోచన ఉన్న సభ్యులను మరియు వారి కుటుంబ సభ్యులను అవగాహన చేయాలని తెలిపారు. డాక్టర్ అరుణ మాట్లాడుతూ లింగ నిర్ధారణ నేరమని అలా చేసిన వారికి జరిమానా మరియు శిక్షలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రూరల్ మరియు అర్బన్ అంగన్వాడీ కార్యకర్తలు మరియు అంగన్వాడీ సూపర్వైజర్లు, హై స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం
# పలికిన ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**నాయుడుపేట– సూర్య వాస్తవం, డిసెంబర్ 04 :** చిత్తూరు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన డి.డి.ఓ కార్యాలయ భవనాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గురువారం రేణిగుంట విమానాశ్రయానికి చేరు కున్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ విమా నాశ్రయంలో ఉప ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించి పలకరించిన ఉయ్యాల ప్రవీణ్‌తో ఉప ముఖ్యమంత్రి ఆప్యాయంగా ముచ్చటించారు. ఉప ముఖ్యమంత్రి రాకతో విమానాశ్రయ ప్రాంగణం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం పవన్ కళ్యాణ్ డి.డి.ఓ కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి విచ్చేశారు.

## తహశీల్దార్‌కు వినతి పత్రం అందచేసిన
# రైతు సంఘం నాయకులు



**గాండ్లపెంట – సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాబూ రావుకు మండల రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి ఏడిసిసి బ్యాంకులో 70 మంది రైతులు అరటిపంట మీద దీర్ఘకాలిక రుణాలు తీసుకోవటం జరిగింది. అయితే ఏడిసిసి బ్యాంకు వారు రైతుల దగ్గర నుంచి సంవత్సరాల తరబడి వడ్డీ పొందారు. అయితే బ్యాంకు వారు వడ్డీ రుణం పై రైతులపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడంతో తీవ్ర కరువు ప్రభావం వల్ల రైతులు వడ్డీలు చెల్లించలేక పోతు న్నామని గాండ్లపెంట మండలాన్ని గతంలో కరువు మండలంగా ప్రకటించారని, తీసుకున్న రైతుల రుణాలను మాఫీ చేసి రైతులకు విముక్తి కలిగించాలని బ్యాంకు వారు ఇచ్చిన నోటీసులతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇలానే ఒత్తిళ్లు ఎదురైతే ఆత్మహత్యలే శరణ్యం అని తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని తహసిల్దార్ బాబురావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబురావు, ఏపీ రైతు సంఘం గాండ్లపెంట మండలం అధ్యక్షులు కే రాజారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక
# దారుఢ్యం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్

**- అనంతపురం ఎస్పీ జగదీశ్**

**- డిసెంబర్ 6న హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆటల పోటీల నిర్వహణ**



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో హోంగార్డులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు హోంగార్డులలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ అభివృద్ధికి ముఖ్యమైన వేదికగా నిలుస్తాయని ఎస్పీ అభిప్రాయపడ్డారు. డిశంబర్ 6 వ తేదీన హోంగార్డుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో భాగంగా పురుషుల విభాగానికి 100 మీటర్ల పరుగు, షాట్ పుట్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ ... మహిళా విభాగానికి 100 మీటర్ల పరుగు, షాట్ పుట్,లాంగ్ జంప్, లెమన్ అండ్ స్పూన్, మ్యుజికల్ ఛేర్ ఆటలు జరిపారు. అధిక సంఖ్యలో హోంగార్డ్స్ పాల్గొని ఉత్సాహంగా పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడలు, ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మరింత ప్రాధాన్యం చేకూరుస్తున్నాయి. సిబ్బంది స్ఫూర్తి, ఆరోగ్యం, సమిష్టి నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు డిశంబర్ 6 న జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు.ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, హోంగార్డు ఇన్చార్జి జాఫర్ , ఆర్ఎస్ఐలు బాబ్జాన్, మగ్బుల్, ఏఆర్ఎస్ఐలు నాగేశ్వరరావు, గంగన్న, బాబాఫకృద్దీన్ పాల్గొన్నారు.



## సచివాలయాన్ని సందర్శించిన
# జనసేన నేత డాక్టర్ రవి శంకర్





**వేంపల్లి– సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** వేంపల్లి పట్టణంలోని 6వ సచివాలయాన్ని పులివెందుల జనసేన నేత డాక్టర్ రవిశంకర్ సందర్శించారు. సచివాలయ సెక్రటరీ ఎంకొండయ్య మీటింగ్ పనిమీద వేంపల్లి మండల డెవలప్మెంట్ ఆఫీసుకు వెళ్లినందున అక్కడున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరసింహారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసులను అక్కడున్న సమస్యలపై అడిగి తెలుసు కోవడం జరిగింది వారు సచివాలయంలో వైరింగ్ సరిగా లేనందున ఫ్యాన్లు సరిగ్గా తిరగడం లేదని,కరెంటు ఎక్కువ తక్కువ రావడం వల్ల ఇన్వర్టర్ కూడా సరిగ్గా పని చేయలేదని అలాగే స్టేషనరీ కూడా లేదని చెప్పారు అంతే కాకుండా ప్యూరిఫైడ్ డ్రింకింగ్ మిషన్ వర్క్ చేయలేదని తెలుపుతూ సాయంత్రం వేళలో మందు బాబుల నుండి అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని మందు తాగి వెళ్లకుండా ఇక్కడ ఉన్నటువంటి ఫర్నిచర్ ను ధ్వంసం చేశారని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ రవిశంకర్ సచివాలయ పరిధిలోని క్లినిక్ ప్రాంతాన్ని సందర్శించగా ఆ ప్రాంతంలో విచ్చలవిడిగా తాగిన సీసాలు గ్లాసులు వాటర్ ప్యాకెట్లు చల్లా చతురుగా ఉన్నాయని గమనించి సిహెచ్‌వో శంకరమ్మను అడగగా మహిళా ఉద్యోగులుగా ఉన్నా మేము ఈ ప్రాంతంలో ఒంటరిగా ఉన్నందున మందు భావాల నుండి ఎలాంటి సమస్యలు ఉత్పన్న మవుతాయో అని తెలుపుతూ ఆ ప్రాంతాన్ని చూపిస్తూ డ్యూటీ ముగించుకొని వెళ్లిన తర్వాత మందు బాబులు విచ్చలవిడిగా మద్యం సీసాలను తెచ్చుకొని త్రాగి ఇక్కడ ఉన్న ఫర్నిచర్ ను ధ్వంసం చేసి వారు వెంట తెచ్చుకున్న సీసాలను వాటర్ ప్యాకెట్లు వేస్ట్ సామాగ్రి అంత ఇక్కడే వదిలేసి వెళుతున్నారు. ఈ క్లినిక్ రావాల్సిన టీబీ, బీపీ,గర్భవతులు రావాలన్న భయాందోళనలకు గురి అవుతున్నారు ఈ ప్రాంతంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయడం వల్ల కొంత ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు. డాక్టర్ రవి శంకర్ ఈ విషయం గురించి పంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి తెలపగా సానుకూలంగా స్పందించి త్వరలో పరికరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగులయ్య మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పెరికలంపాటి కండ్రిగలో వరద ముప్పు

**- సాగరమాల బ్రిడ్జి నిర్మాణ లోపాలపై గ్రామస్తుల ఆందోళన**





**నాయుడుపేట– సూర్య వాస్తవం, డిసెంబర్ 04:** దిత్వా తుఫాను ప్రభావంతో గత ఆరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాయుడుపేట మండలంలోని పెరికలంపాటి కండ్రిగ గ్రామం వరద ముప్పు అంచున నిలిచింది. సాగరమాల రోడ్డు అడ్డుగా ఉండడం, అలాగే అక్కడి బ్రిడ్జిని ప్రమాణాలు పాటించకుండానే నిర్మించడంతో వర్షపు నీరు గ్రామం నుంచి బయటికి వెళ్లే మార్గం లేక నిలిచిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి పక్కన ఏర్పాటు చేసిన తూము ఎత్తు అధికంగా ఉండటంతో నీరు దిగువకు చేరే వీలు లేకపోవడం, ఫలితంగా గ్రామం చుట్టుపక్కల భారీగా నీరు నిలిచిపోవడం గ్రామస్తుల రోజువారీ జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. పంట పొలాలకు వెళ్లే దారి పూర్తిగా మూసుకు పోవడంతో రైతులు, పశువులను తీసుకెళ్లే గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. స్థానిక టిడిపి నేత బల్లి ముత్యాలయ సమాచారం మేరకు విన్నమాల వీఆర్వో మనోజ్‌కుమార్ బుధవారం గ్రామం పరిసరాలను, సాగరమాల బ్రిడ్జి, తూములు మరియు నిలిచిన వర్షపు నీటిని ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షపు నీరు బయటికి వెళ్లే విధంగా తూములను సరిచేసి, పొలాలకు వెళ్లే మార్గాన్ని తిరిగి అందుబాటులోకి తెచ్చేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పెరికలంపాటి కండ్రిగ గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## జాతీయ స్థాయిలో
## ఉత్తమ ప్రతిభ కనబర్చిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు
# అభినందనలు : డీఈఓ శంషుద్దీన్



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 04 :** గత వారం 23 నవంబర్ నుంచి 29 వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర వేదికగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన జరిగిన 19 వ జాతీయ స్థాయి జాంబోరీ కు కడప జిల్లా నుంచి జిల్లా కంటిన్జెంట్ లీడర్ ఖాదర్ భాష, చంద్రావతి ఆధ్వర్యంలో 50 మంది హాజరయ్యారు. జాతీయ స్థాయిలో జరిగిన స్టేట్ ఎక్స్పో, అడ్వెంచర్ , ఎత్నిక్ షో,క్యాంప్ క్రాఫ్ట్, స్టేట్ డే లో చక్కటి ప్రతిభ కనబర్చారు. మరియు దేశ స్థాయిలో జరిగిన పేజెంట్ షో నందు కడప అన్నమాచార్య కళాశాల రెంజర్లు కోమందురు పవిత్ర, సుమన సుజ వివిధ వేషధారుల్లో అతిధులను ఆకట్టుకుని ఉత్తమ పురస్కారం అందుకున్నారని జిల్లా విద్యా శాఖ అధికారి, చీఫ్ కమీషనర్ డాక్టర్ శంషుద్దీన్ అభినందనలు తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈ జాంబోరీ లో కడప జిల్లా నుంచి స్కౌట్ మాస్టర్, గైడ్ కెప్టెన్లు, రోవర్ , రేంజర్ పాల్గొని ఉత్తమ అవార్డ్స్ కు ఎంపికయ్యినందుకు జిల్లా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దేశ స్థాయి లో తమకు ఇలాంటి అవకాశం దక్కినందుకు విద్యార్థులు, అన్నమాచార్య విద్యా సంస్థ, కమిటీ సభ్యులు చాలా గర్వ పడ్డారు. భవిష్యత్ లో మరెన్నో ఇలాంటి కార్యక్రమాల లో పాల్గొని ఇంకా మంచి పురస్కారాలు అందుకోవాలని డీ.ఈ.ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, జాయింట్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, స్కౌట్ మాస్టర్ అహమ్మద్ సగినాల, జగదీష్, అమర్నాథ్ బాబు, రాజేష్, చంద్ర శేఖర్ రెడ్డి, జీ.సి చంద్రావతి, పావని పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో
# పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి –సూర్య వాస్తవం, డిసెంబర్ 04 :** గుంతకల్లు పట్టణం తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసినటువంటి సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను గుంతకల్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ అర్హత పొందిన 54 మందికి 28,02,195 లక్షల రూపాయలను కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడు అండగాడు నిలుస్తుందని తెలియజేశారు అలాగే లబ్ధి పొందిన వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కు తెలుగుదేశం పార్టీకి గుమ్మనూరు ఫ్యామిలీకి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డితో
# కలిసిన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నకేశవరెడ్డి






**పామిడి – సూర్యవాస్తవం, డిసెంబర్ 04 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి ని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.జిల్లా పార్టీ పరిస్థితులు, కార్యకర్తల సమస్యలు, గ్రామస్థాయి నాయకత్వం బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి వంటి విషయాలను చెన్నకేశవరెడ్డి సజ్జల దృష్టికి తీసుకెళ్లారు.పార్టీ శ్రేణుల అభిప్రాయాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక, జిల్లా స్థాయి సవాళ్లపై కూడా సమావేశంలో విశ్లేషణాత్మకంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.చెన్నకేశవరెడ్డి వివరించిన అంశాలను సజ్జల రామకృష్ణారెడ్డి శ్రద్ధగా విని, త్వరితగతిన తగిన చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పామిడి టౌన్ ఉపాధ్యక్షులు తుల్లా భాయ్, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కామాదేను వ్రతం





**పామిడి– సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** పామిడి పట్టణంలోని వాసవి కల్యాణమండపంలో వాసవి మాతృ మండలి వారు కామాదేను వ్రతం గురువారం ఆచరించారు. అమ్మవారు, కామదేనువు చిత్ర పటాలు ఉంచి వ్రతం చేశారు.పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు. అష్ట ఐశ్వర్యాలు, ఇష్ట కోరికలు నెరవేర్చి ముక్తి ప్రధాత కామాదేనువు అని పండితుడు రఘు స్వామి తెలిపారు. గార్లదిన్నె, కల్లూరు మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు. మాతృ మండలి నాయకులు నాగవల్లి, కీర్తీ, రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు అన్నదానం చేశారు భక్తాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 04 :** రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వ హించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసు కోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచాలన్నారు. అనంతపురం నగరంలో 23 పార్కింగ్ లొకేషన్ లను గుర్తించడం జరిగిందని నగర పాలక సంస్థ అధికారులు తెలుపగా, వచ్చే నెలలోపు పార్కింగ్ లొకేషన్ లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే నగరంలో 100 ప్రయివేటు పార్కింగ్ లొకేషన్ లను గుర్తించడం చేయాలని, వచ్చే సమావేశం నాటికి సగం పార్కింగ్ లొకేషన్ లు అందుబాటులోకి వచ్చేలా చూడాలని, నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో మరింత పురోగతి తీసుకురావాలని, సజావుగా ట్రాఫిక్ వెళ్లేలా ప్రణాళిక రూపొం దించాలన్నారు. రాప్తాడు వద్ద రైల్వే బ్రిడ్జి పూర్తి కావడం జరగగా, రెండు వారాల్లో ప్రారంభించి వాహనాలను అనుమతించాలన్నారు. నగరంలోని రామ్ నగర్ - జిజిహెచ్ బ్రిడ్జి వద్ద జిజిహెచ్ వైపు నుంచి ఎదురుగా వాహనాలు రాకుండా డివైడర్స్ ఏర్పాటు చేసేలా అధికారులు సమన్వయం చేసుకుని పరిశీలిం చాలన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో కెమెరాలను ఏర్పాటు చేయాలని, కెమెరాల నుంచి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు లింక్ అందజే యాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అధిక వేగంతో ప్రమాదాలు జరుగు తున్నాయని, ఈ విషయమై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చలానాలు మరింత పెంచాలన్నారు. స్పీడ్ బ్రేకర్లు ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేయకుండా చూడాలని, అవసరమైన చోట పరిశీలించి వేయాలన్నారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగినా గోల్డన్ అవర్ లో బాధితులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చూడాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గిం చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పిడి నేషనల్ హైవే తరుణ్, డీఎస్పీ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.సుబ్రహ్మణ్యం, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకీర్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సూళ్లూరుపేటలో

## గ్రామీణ పరిపాలన బలోపేతం

### - డీడీఓ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెళ్లకూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 04:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డిడిఓ) కార్యాలయాలు ప్రజలకు శాశ్వత ఉపయోగకరంగా మారనున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోరులో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమానంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ డిడిఓ కార్యాలయాలు నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు ఇక మరింత వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయిలో పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

### - పేదలకు సంక్షేమాన్ని దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### - ప్రజాదర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, పేదలకు సంక్షేమాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తన స్వగృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో మమేకమై కొన్ని రకాల సమస్యలపై వినతులను అందుకుని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేశారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ పేరుతో పేదలకు వైద్యాన్ని మరియు పేద విద్యార్థులకు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం దూరం చేస్తోందని, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 1500 రూపాయలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆంధ్ర రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక అన్నదాత అలమటిస్తున్న వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### ఆర్‌సిడిఎస్ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులుగా మాచి రెడ్డి

## చంద్రమోహన్ రెడ్డి నియామకం



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** పులివెందుల పట్టణానికి చెందిన మాచి రెడ్డి చంద్రమోహన్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్‌సిడి ఎస్) పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి గురువారం నియమించారు. ఈ సందర్భంగా మాచిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచెర్ల వెంకట సర్వోత్తమ రెడ్డి, జాతీయ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి, వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు బోరెడ్డి వరదారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంలో మాచి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఏ రెడ్డి కుటుంబానికి ఇబ్బంది వచ్చినా, నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, రెడ్లందరినీ ఐక్యతగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తా అన్నారు. సమాజం కోసం పనిచేయడం నా కర్తవ్యం అని పేర్కొన్నారు.

### ఇరుముడితో 25వ సారి

## అయ్యప్ప సన్నిధానంకి ఎమ్మెల్యే దగ్గుపాటి

### - హైదరాబాద్‌లోని అయ్యప్ప సన్నిధానంలో ఇరుముడి కార్యక్రమం

### - అరుణ్ గురుస్వామి చేతుల మీదగా పడిపూజ కార్యక్రమం

### - సన్నిహితులతో కలిసి శబరిమలకు పయనం



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 25వ సారి ఇరుముడితో అయ్యప్ప సన్నిధానంకు బయలుదేరారు. 41వ రోజుల పాటు నియమనిష్టలతో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే హైదరాబాద్ లోని శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో ఇరుముడి తీసుకున్నారు. అరుణ్ గురుస్వామి చేతుల మీద ఈ ఇరుముడి కార్యక్రమం జరిగింది.

నిన్నటి రోజున శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో మహాపడి పూజ ఎంతో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో పాటు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సన్నిహితులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన సన్నిహితులతో కలిసి అయ్యప్ప సన్నిధానంకి బయలుదేరారు. ఇప్పటికే 24సార్లు అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు 25వ సారి దీక్షలో సన్నిధానంకు వెళ్లారు.



## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**పామిడి -సూర్య వాస్తవం, డిసెంబర్ 04 :** ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పామిడి మండలంలోని అంబేద్కర్ సర్కిల్ నందు ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది .పామిడి మండలం దివ్యాంగులతో కేక్ కట్ చేసి దివ్యాంగుల దినోత్సవ స్లొగన్స్ చేయడం జరిగింది. అసోసియేషన్ తరపున ఈ సంవత్సర కాలంలో పింఛన్ల కోసం చేసిన ధర్నా అయితే పామిడి మండలం కోసం కమిటీ హాల్ ఏర్పాటు చేయడం కోసం ఇళ్ల పట్టాల కోసం పోరాడి సాధించుకున్న విషయాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు సర్వేష్, ఉపాధ్యక్షుడు శివన్న, కార్యదర్శి నాగభూషణం, ఈసీ మెంబెర్స్ బాలచంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, హనుమాన్ బాబు మరియు కుమ్మర సుధాకర్, రామాంజనేయులు, కేశవ, ప్రతాపరెడ్డి, సుంకన్న, తిరుపాల్రెడ్డి, మరియు ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డికి సన్మానం చేశారు.

## బకాయి వేతనాలు చెల్లించాలి : సిఐటియు



**అనంతపురం రూరల్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** రాప్తాడు గ్రామ పంచాయతీలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో, నేడు రాప్తాడు గ్రామపంచాయతీ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, పాల్గొని, వారు మాట్లాడుతూ అనంతపురం రాప్తాడు గ్రామపంచాయతీలో, పారిశుధ్యం, వీధి దీపాలు, మంచినీరు, అనేక రకాల పనులు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి, కృషి చేస్తున్న కార్మికులకు గత 5నెలలుగా వేతనాలు లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక రోజులుగా అధికారుల చుట్టూ తిరిగినా స్పందించని కారణంగా, ఆందోళనకు దిగారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు చెల్లించాలనీ, అవసరమైతే విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె పోవటానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు,5 నెలలుగా వేతనాలు లేకపోతే కార్మికులు ఏం తిని గడుపుతారని మండిపడ్డారు. పనులు చెప్పడానికి వచ్చిన చేతులు జీతాలు ఇవ్వడానికి రావా అని, నిలదీశారు. జీతాలు ఇవ్వడానికి పంచాయతీలో ఆదాయం లేదని, అధికారులు చెబుతున్నారని, దీనికి కార్మికులు ఏ రకంగా బాధ్యత వహిస్తారని, పూర్తి బాధ్యత అధికారులదే అన్నారు. 10, వ తేదీ వరకు చూస్తామనీ లేదంటే తిరిగి ఆందోళన కొనసాగిస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రవి, కదిరప్ప, లక్ష్మీదేవి, ఆదెబ్బ తదితరులు పాల్గొన్నారు.

### ట్రిబుల్ ఐటీ ఆర్కే వ్యాలీలో

## రెండో రోజు క్వాంటం కంప్యూటరింగ్‌పై శిక్షణ




**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** గురువారం ట్రిబుల్ ఐటీ ఆర్కే ర్యాలీలో క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్‌లో భాగంగా ఐబీఎం నుండి వచ్చిన ఎక్స్పీరియన్స్ డాక్టర్ జ్ఞాన్ యల్లా ఉదయం,మధ్యాహ్నం ఈ క్వాంటం కంప్యూటర్ లో వివిధ శిక్షణలను విద్యార్థులకు, అధ్యాపకులకు ఉద్దేశించి ఇవ్వడం జరిగింది క్వాంటం కంప్యూటర్లో ఉన్న క్వాంట్ గెట్, సూపర్ పొజిషన్, డైన్ కోడింగ్, ఎన్ టాగిల్మెంట్ వంటి అంశాలపై వివరంగా గెస్ట్ లెక్చరర్ ను ఇస్తూ విద్యార్థులకు స్థాపివరంగా తెలియజేశారు ఈయనతో పాటు మరో సి -డి ఏ సి స్పెషలిస్ట్ అభిజిత్ తేజ్ రేపు కార్యక్రమంలో పాల్గొని మరి కొన్ని అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు డాక్టర్.రత్నకుమారి, కోటేశ్వరి, భాస్కరయ్య, కార్తీక్ కుమార్, క్యాంపస్ మెయింటెనెన్స్ ఇంచార్జ్ పవన్ కుమార్ రెడ్డి, సీఓఈ అరుణ్ కుమార్ రెడ్డి, 200 మంది పైగా విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.





# అఖండ 2.. ప్రీమియర్స్ లో సడన్ ట్విస్ట్

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న 'అఖండ 2: తాండవం' రిలీజ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టికెట్ రేట్లు, బెనిఫిట్ షోల అనుమతులతో జోష్ లో ఉన్న ఫ్యాన్స్ కు ఇప్పుడు ఒక చేదు వార్త వినాల్సి వచ్చింది. అనుకున్న ప్లాన్ ప్రకారం జరగాల్సిన ప్రీమియర్ షోస్ విషయంలో ఒక చిన్న ఆటంకం ఎదురైంది. సాంకేతిక కారణాల వల్ల ఈ షోస్ నిలిచిపోయినట్లు మేకర్స్ ప్రకటించారు. డిసెంబర్ 4వ తేదీ సాయంత్రం వేయాలనుకున్న ప్రీమియర్ షోస్ కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల నుంచి అనుమతి వచ్చింది. టికెట్ ధర రూ. 600 అయినా సరే, ఎలాగైనా సినిమాను ముందుగా చూడాలని ఫ్యాన్స్ ఆత్రుతగా ఉన్నారు. అయితే చివరి నిమిషంలో టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఇండియాలో జరగాల్సిన ఈ ప్రీమియర్ షోస్ ను క్యాన్సిల్ చేస్తున్నట్లు 14 రీల్స్ ప్లస్ సంస్థ అధికారికంగా తెలిపింది. "మేము మా వంతు ప్రయత్నం చేశాం, కానీ కొన్ని విషయాలు మా చేతుల్లో లేవు. అసౌకర్యానికి చింతిస్తున్నాం" అని నిర్మాతలు క్లారిటీ ఇచ్చారు. దీంతో టికెట్లు బుక్ చేసుకున్న అభిమానులు నిరాశకు గురయ్యారు. అయితే ఈ క్యాన్సిలేషన్ కేవలం ఇండియాలోని ప్రీమియర్స్ కు మాత్రమే వర్తిస్తుందని, ఓవర్సీస్ ప్రీమియర్స్ యథావిధిగా షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వెల్లడించారు. ఇలాంటి సాంకేతిక సమస్యలు పెద్ద సినిమాలకు కొత్తేమీ కాదు. కంటెంట్ డెలివరీలో ఆలస్యం, లేదా క్యూబ్ సర్వర్స్ లో సమస్యల వల్ల ఇలా జరుగుతుంటుంది. అయినప్పటికీ, రెగ్యులర్ షోస్, ఎర్లీ మార్నింగ్ షోస్ కు ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. డిసెంబర్ 5న ఉదయం నుంచే యథావిధిగా సినిమా ప్రదర్శనలు మొదలవుతాయి. అదనపు సహాయానికి హామీ.. అఖండ మొదటి పార్ట్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ వల్ల సీక్వెల్ పై అంచనాలు ఉన్నాయి. తమన్ మ్యూజిక్, బాలయ్య లుక్, బోయపాటి యాక్షన్ ఎలిమెంట్స్ కోసం జనాలు వెయిట్ చేస్తున్నారు. ప్రీమియర్స్ మిస్ అయినా, రేపు థియేటర్లలో పండగ వాతావరణం ఉండటం ఖాయం. ఒక చిన్న అవాంతరం ఫ్యాన్స్ ఉత్సాహాన్ని తగ్గించలేదు. మొత్తానికి ప్రీమియర్స్ క్యాన్సిల్ అవ్వడం చిన్న డిజప్పాయింట్మెంట్ అయినా, సినిమాపై ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో 'జై బాలయ్య' నినాదాలు మార్మోగడం ఖాయం అని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఓవర్సీస్ టాక్ కోసం ఫ్యాన్స్ ఇప్పుడు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## టాలీవుడ్ హీరోలు..
# ఇప్పుడందరికీ ఒకటే స్ట్రాటజీ!




టాలీవుడ్ హీరోల్లో ఇప్పుడు అనేక మంది తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఓకే చెప్పిన ప్రాజెక్టుల షూటింగ్స్ లో పాల్గొంటున్నారు. ఆయా చిత్రాలు ఇంకా సెట్స్ పై ఉండగానే.. కొత్త ప్రాజెక్టులను కూడా లైన్‌లో పెడుతున్నారు. ఇప్పటికే వర్క్ చేస్తున్న సినిమాలు కంప్లీట్ అవ్వగా.. కొత్త చిత్రాలు మొదలు పెడుతున్నారు. అయితే ఆ కొత్త సినిమాలు ఫిక్స్ చేయడంలో ఇప్పుడు టాలీవుడ్ హీరోల్లో చాలా మంది ఒకటే స్ట్రాటజీ ఫాలో అవుతున్నారు. అదేంటంటే.. ఇప్పటికే తమ హిట్స్ అందించిన దర్శకులకు మళ్లీ ఛాన్స్ ఇస్తున్నారు. వారితో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. మరి ఆ హీరోలు ఎవరు? ఏ డైరెక్టర్ ర్ ఆయన హీరోలు వర్క్ చేస్తున్నారు?ముందుగా మెగాస్టార్ చిరంజీవి గురించి చెప్పుకుంటే.. ప్రస్తుతం మన శంకర వరప్రసాద్ గారు మూవీ చేస్తున్న ఆయన.. తన డైరెక్టర్ బాబీతో వర్క్ చేయనున్నారు. ఇప్పటి వారి కాంబినేషన్ లో వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు మరోసారి వారిద్దరూ జతకట్టారు. త్వరలోనే ఆ సినిమా మొదలుకానుంది.నందమూరి బాలకృష్ణ మరికొద్ది గంటల్లో అఖండ 2 సీక్వెల్ తో రానుండగా.. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో కొత్త మూవీ మొదలుపెట్టారు. ఇప్పటికే బాలయ్యకు వీర సింహా రెడ్డితో సూపర్ హిట్ ను అందించారు గోపీచంద్. ఇప్పుడు మరోసారి ఆయనతో వర్క్ చేసే ఛాన్స్ అందుకున్నారు. రీసెంట్ గా పూజా కార్యక్రమాలు జరిగాయి.మరో సీనియర్ హీరో వెంకటేష్.. ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో బిజీగా గడుపుతున్నారు. ఆ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్న ఆయన.. ఆ తర్వాత F2, F3, సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలతో హిట్స్ అందించిన అనిల్ రావిపూడితో వర్క్ చేయనున్నారు. అయితే మన శంకర వర ప్రసాద్ కూడా ఆయనే తెరకెక్కిస్తున్నారు.ప్రస్తుతం పెద్ది మూవీతో బిజీగా ఉన్న రామ్ చరణ్.. అలా చాలా మంది హీరోలు ఇప్పుడు తమకు విజయం అందించిన దర్శకులతో పని చేస్తున్నారు. అందుకు ముఖ్య కారణం కంఫర్ట్ అని పలువురు చెబుతుండగా.. స్ట్రాటజీ అని మరికొందరు అంటున్నారు. ఏదేమైనా తమకు హిట్స్ ఇచ్చిన డైరెక్టర్స్ తో మళ్లీ సినిమాలు చేస్తున్న ఆయా హీరోలు.. ఎలాంటి విజయాలు అందుకుంటారో చూడాలి.



# 358 సరిపోలేదు..
# వన్డే సిరీస్ ఫలితం ఇక మన విశాఖలోనే



ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ నుంచి... ఏడాది ముగింపు వరకు ఆడిన 13 వన్డేల్లో 10 గెలిచిన టీమ్ ఇండియాకు రాయ్ పూర్ లో అనూహ్య పరాజయం.. ఏకంగా 358 పరుగులు కొట్టినా ప్రత్యర్థి దక్షిణాఫ్రికాను నిలువరించ లేకపోయింది. బుధవారం ఈ రెండు జట్ల మధ్య జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా 4 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ కు దిగిన భారత్ రుతురాజ్ గైక్వాడ్ (83 బంతుల్లో 105), విరాట్ కోహ్లి (93 బంతుల్లో 102) అద్భుత సెంచరీలకు కెప్టెన్ కేఎల్ రాహుల్ (43 బంతుల్లో 66 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీ తోడవడంతో 358 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని సఫారీలు 49.2 ఓవర్లలో ఛేదించేశారు. గతంలో ఆస్ట్రేలియా కూడా మన జట్టుపై ఇదే స్కోరును అధిగమించింది. దీంతో మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ 1-1తో సమం అయింది. ఈ నెల 6వ తేదీన విశాఖపట్నంలో మూడో వన్డే జరగనుంది. అందులో గెలిచిన జట్టు సిరీస్ అందుకుంటుంది. ఇక రెండో వన్డేలో టీమ్ ఇండియా పరాజయం ఊహించనిదే. వరుసగా 20వ వన్డేలోనూ టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన మన జట్టు బ్యాటింగ్ లో రాణించినా బౌలింగ్ లో విఫలమైంది. బుమ్రా, సిరాజ్ లేని పేస్ బౌలింగ్ ను దక్షిణాఫ్రికా సులువుగా ఎదుర్కొంది.

### వారి బ్యాటింగ్.. వీరి బౌలింగ్..

టీమ్ ఇండియా బ్యాటింగ్ లో ఓపెనర్ జైశ్వాల్ 38 బంతులు ఆడి 22, వాషింగ్టన్ సుందర్ 8 బంతులు ఆడి 1, రవీంద్ర జడేజా 27 బంతుల్లో 24 పరుగులు చేశారు. వీరు ముగ్గురూ 73 బంతుల్లో 47 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఇక్కడే టీమ్ ఇండియా మరో 20 పరుగులు కోల్పోయిందని చెప్పవచ్చు. దీంతో స్కోరు 358 వద్దనే ఆగింది. అప్పటికీ పెద్ద స్కోరే సాధించినా.. బౌలింగ్ లో ప్రసిద్ధ్ క్రిష్ణ 8.2 ఓవర్లలో 85 పరుగులు ఇచ్చేశాడు. కుల్దీప్ యాదవ్ 10 ఓవర్లలో 78, హర్షిత్ రాణా 10 ఓవర్లలో 70 పరుగులు సమర్పించుకున్నారు. అంటే.. 28.2 ఓవర్లలో 223 పరుగులు అన్నమాట. ఫలితంగా దక్షిణాఫ్రికా గెలిచేందుకు అవకాశం చిక్కింది. కీలక ఆల్ రౌండర్ అయిన జడేజాను బ్యాటింగ్ ఆర్డర్ లో సుందర్ తర్వాత పంపడమే కాక.. బౌలింగ్ లో ఏడు ఓవర్లు మాత్రమే వేయించారు. అప్పటికీ అతడు 41 పరుగులే ఇచ్చినా కోటాలోని మిగతా 3 ఓవర్లు వేయించకపోవడం గమనార్హం. బ్యాటింగ్ లో ప్రమోట్ చేసిన సుందర్ తో 4 ఓవర్లు వేయించగా అతడు 28 పరుగులు ఇచ్చాడు.

### ఆ క్యాచ్ జారవిడిచి..

ఫీల్డింగ్ లోనూ టీమ్ ఇండియా తప్పులు చేసింది. జైశ్వాలో బౌండరీ లైన్ వద్ద మార్క్ రమ్ క్యాచ్ ను జారవిడిచాడు. అప్పటికి అతడి స్కోరు 53 మాత్రమే. చివరకు 98 బంతుల్లో 110 పరుగులు చేసిన మార్క్ రమ్ తన జట్టుకు గెలుపు బాట వేశాడు. బేబీ ఏబీ డివిలియర్స్ గా పిలుచుకునే బ్రెవిస్ 34 బంతుల్లోనే 54 పరుగులు చేశాడు. ఇందులో 5 సిక్స్ లు ఉన్నాయి. వన్డే వండర్ గా భావిస్తున్న మాథ్యూ బ్రిట్జ్కే 64 బంతుల్లో 68 పరుగులతో ఓవైపు గోడకట్టగా.. కెప్టెన్ బవుమా 48 బంతుల్లో 46 పరుగులు చేసి దక్షిణాఫ్రికా సాధించాల్సిన రన్ రేట్ పెరగకుండా చూశాడు. ఇక కీలక సమయంలో జడేజా వంటి ఫీల్డర్ కూడా మిస్ ఫీల్డ్ చేయడంతో బంతి ఫోర్ వెళ్లింది.

### విశాఖలో తప్పులు దిద్దుకుంటేనే

ఈ నెల 6న విశాఖపట్నంలో జరిగే మ్యాచ్ లో భారత్ పలు తప్పులు దిద్దుకోవాల్సి ఉంది. ఓపెనర్ జైశ్వాల్ పూర్తిగా నిరాశపరుస్తున్నాడు. అతడి బదులు రుతురాజ్ ను ఓపెనింగ్ కు పంపి.. వికెట్ కీపర్ బ్యాటర్ పంత్ ను తుది జట్టులో తీసుకుంటే మేలు. బౌలింగ్ లోనూ ప్రసిద్ధ్ స్థానంలో తెలుగు ఆల్ రౌండర్, విశాఖ లోకల్ బాయ్ నితీశ్ కుమార్ రెడ్డిని ఆడించడం ఉత్తమం.

# ఏపీలో దిత్వా తుపాను..
# ఉప్పల్ లో కాటేరమ్మ కొడుకు తుపాను



12 బంతుల్లో హాఫ్ సెంచరీ.. 32 బంతుల్లో సెంచరీ.. మొత్తం 52 బంతుల్లో 148 పరుగులు.. ఏకంగా 16 సిక్సులు.. 8 ఫోర్లు.. తొలి వికెట్ కు 205 పరుగులు.. ఇన్నింగ్స్ ముగిసేసరికి 310 పరుగులు..! ఇదేదో టెస్టుల్లోనో, వన్డే మ్యాచ్ ఇన్నింగ్సో కాదు..! టి20 మ్యాచ్ లో నమోదైన రికార్డులు..! అది కూడా మన హైదరాబాద్ ఉప్పల్ మైదానంలోనే. కొట్టింది కూడా ఎవరో కాదు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్ రైజర్స్ హైదరాబాద్ కు ఆడే విధ్వంసక బ్యాటర్. అంటే.. మన కాటేరమ్మ కొడుకు. దీంతో ఉప్పల్ ఊగిపోయింది..ఓవైపు ఏపీలో దిత్వా తుపాను ప్రభావం నెలకొంటే.. అంతకుమించిన ప్రభావం ఉప్పల్ రాజీవ్ గాంధీ మైదానంలో కనిపించింది. ఇదంతా సయ్యద్ ముస్తాక్ అలీ టి20 క్రికెట్ టోర్నీలో కావడం విశేషం. ఉప్పల్ గ్రౌండ్ లో ఈ మ్యాచ్ కు అభిమానులకు ప్రవేశం ఉచితంగా కల్పించారు. దీంతో అంతర్జాతీయ క్రికెటర్ల ఆటను దగ్గరగా చూసే అవకాశం లభించింది.

ఐపీఎల్‌లో సాధ్యం కానిది ముస్తాక్ అలీలో అయింది..ఒక టి20 ఇన్నింగ్స్‌లో 300 స్కోరు.. రెండు సీజన్లుగా ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ల దూకుడు చూస్తే.. ఈ స్కోరు కొట్టేస్తారని అనిపించింది. 2024లో దగ్గరగా వచ్చినా చేరుకోలేదు. 2025లో తొలి మ్యాచ్ లోనే దుమ్మురేపినా ఆ తర్వాత వెనకబడింది సన్ రైజర్స్. కానీ, తాజాగా సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో సాధ్యమైంది. ఆదివారం పంజాబ్-పశ్చిమ బెంగాల్ మధ్య జరిగిన మ్యాచ్ల లో టీమ్ ఇండియా టి20 బ్యాటర్ అభిషేక్ శర్మ దుమ్మురేపాడు. సొంత రాష్ట్రం పంజాబ్ జట్టు తరఫున ఆడుతున్న అతడు 52 బంతుల్లో 148 పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ 310 పరుగులు చేసింది. ఈ టోర్నీ చరిత్రలో ఇది రెండో అత్యధికం. మొత్తమ్మీద నాలుగోది. అభిషేక్ రికార్డు స్థాయిలో 16 సిక్సులు, 8 ఫోర్లు బాదాడు. 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీని అందుకున్నాడు. తనకు కోచింగ్ ఇచ్చే టీమ్ ఇండియా డాషింగ్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు.

### షమీని ఉతికి ఆరేశాడు..

తన తుపాన్ ఇన్నింగ్స్ లో అభిషేక్.. టీమ్ ఇండియా పేసర్లు మొహమ్మద్ షమీ, ఆకాశ్ దీప్ లను ఉతికి ఆరేశాడు. షమీ 4 ఓవర్లలో 61 పరుగులు ఇచ్చాడు. ఆకాశ్ 55 పరుగులు సమర్పించుకున్నాడు. ఇక మరో ఓపెనర్ ప్రబ్ సిమ్రన్ సింగ్ (35 బంతుల్లో 70, 8 ఫోర్లు, 4 సిక్సులు)తో కలిసి అభిషేక్ రికార్డు స్థాయిలో 205 పరుగులు జత చేశాడు. రమణ్ దీప్ సింగ్ (15 బంతుల్లో 39, 2 ఫోర్లు, 4 సిక్స్ లు), సన్వీర్ సింగ్ (8 బంతుల్లో 22) రాణించడంతో పంజాబ్ 300 దాటేసింది. -పంజాబ్ భారీ టార్గెట్ ను ఛేదించే క్రమంలో బెంగాల్ పోరాడినా ఫలితం లేకపోయింది. ఆ జట్టు కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ 66 బంతుల్లో 130 నాటౌట్ (13 ఫోర్లు, 8 సిక్సులు) అద్భుతంగా ఆడినా మిగతా బ్యాటర్లు ఎవరూ సహకారం అందించలేదు. ఆకాశ్ దీప్ (7 బంతుల్లో 35, 5 సిక్సులు) మెరుపులు మెరిపించినా బెంగాల్ 198 పరుగులకు పరిమితం అయింది.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**- చిన్న సన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యం - 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం అనుమతి**
**- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మోసపోవద్దు- హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**



**కనేకల్లు – సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** రైతుల తమ ఆరుగాలం శ్రమను ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు సూచించారు. కనేకల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ...సాధారణంగా జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగేదన్నారు. పంట ఉత్పత్తులు చేతికి అందగానే చిన్న, సన్నకారు రైతులకు నిల్వ చేసు కోవడానికి తగిన సౌకర్యం లేకపోవడంతో పాటు ఆర్థిక సమస్యలతో తక్కువ ధరకే ప్రైవేట్ వ్యక్తులకు అమ్ము కుంటున్నారన్నారు. కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఇదే అదునుగా భావించి రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ వస్తున్నారన్నారు. వైకాపా రాజకీయ ముసుగు ధరించిన ఇదే ప్రాంతాన్ని చెందిన ఓ వ్యాపారి గతంలో రైతుల నుంచి శెనగలు సేకరించి డబ్బు ఇవ్వకుండా ఎగ్గొట్టారని గుర్తు చేశారు. ఆ విధంగా రైతులు నష్టపోకూడదనీ, ఎవరి చేతుల్లో మోసపోకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. పంట చేతికి వస్తూనే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయించారన్నారు. రాయదుర్గం ప్రాంతంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో మూడు, నాలుగు కేంద్రాల ద్వారా సేకరణ చేపట్టగా... ప్రస్తుత ఖరీఫ్‌లో 23 కొనుగోలు కేంద్రాలు ప్రారంబి, స్తున్నట్లు వివరించారు. దాంతో తమ పంట ఉత్పత్తులను వీలైనంత వరకు స్థానికంగానే అమ్ముకునే సౌలభ్యం రైతులకు లభిస్తుందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో 15వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతించగా... 13,912 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ప్రస్తుత ఖరీఫ్లో 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం ముందే అనుమతించిందన్నారు. అవసరమైతే ఉన్నత స్థాయిలో చర్చించి అదనపు కొనుగోళ్లకు అనుమతి తీసుకుంటామన్నారు. గత ఏడాది బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వం ధర క్వింటాలపై రూ.230 నుంచి రూ.250 వరకు అదనంగా ఉండేదన్నారు. ఎక్కువ మంది రైతులు కొనుగోలు కేంద్రాలకు అమ్ముకోవడానికి పోటీ పడటంతో కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయని తెలియజేశారు. ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల ధాన్యం కొనుగోలుకు తొలి ప్రధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే ప్రభుత్వం నుండి డబ్బు అందుతుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల, దళారీలకు విక్రయించి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకునే విషయంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్న విషయంపై ప్రతిచోట చర్చ జరగాలన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు తమతమ ఇళ్లల్లో చర్చిస్తుంటే రైతుల కోసం మనం చేస్తున్న శ్రమ, తీసుకుంటున్న శ్రద్ధ అందరికీ అర్థమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు,మాజీ కన్వీనర్ లాలేప్ప, రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, ఎస్.కే. మల్లికార్జున,రమేష్,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుకు అడ్డంగా ఉన్న
# కరెంటు స్తంభాలను తొలగించాలి

**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 4:**
వేంపల్లెలోని కడప – పులివెందుల రహదారిలో రోడ్లపై ఉన్న కరెంటు స్తంభాలను తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపిటిసిలు భారతి, మణి గోపాల్ రెడ్డి, పద్మా జయ లక్ష్మి దేవిలు కోరారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో ఎంపిపి లక్ష్మి గాయత్రీ ఆధ్వర్యంలో మండల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పని తీరుపై ప్రజాప్రతినిధిలు చర్చించారు. విద్యుత్ స్తంభాలను తొలగించకుండా అలాగే విద్యుత్ అధికారులు వదిలి వేశారని ఎంపిటిసిలు అధికారుల దృష్టికి తెచ్చారు. రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉన్న గుంతల రోడ్డుకు ప్యాచింగ్ కింద కంకర వేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నట్లు ఆర్ అండ్ బి ఎఇ మనోహర్ రెడ్డి చెప్పారు పులివెందుల రోడ్డులోని ఐటిఐ వద్ద రోడ్డును జాయింట్ చేయకుండా ఎందుకు వదలి వేశారని వైస్ ఎంపిపి మెహతాబ్ చెప్పారు. రోడ్డు వేసేందుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో పనులు చేసేందుకు ఇబ్బందిగా ఉన్నట్లు చెప్పారు. వాటిని తొలగించాలని ఇది వరకు విద్యుత్ అధికారులను కూడ చెప్పినట్లు ఎఇ మనోహర్ రెడ్డి తెలిపారు. కందుల కాంప్లెక్స్ కు పరిహారం ఇంక మంజూరు కాలేదని అందువలన అప్రాంతంలో కరెంటు స్తంభాలు తొలగించేందుకు ఇబ్బందిగా మారినట్లు చెప్పారు. రోడ్డు మాత్రం హనుమాన్ సర్కిల్ వరకు వేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో కూడ ఆధార్ కేంద్రాలను పెట్టి విద్యార్థులకు ఆధార్ లో ఉన్న సమస్యలను పరిష్కారించాలని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ అధికారులను కోరారు.
సమావేశానికి రాని అధికారులకు మెమో ఇవ్వాలని ఎంపిటిసిలు కోరారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు ప్రజాప్రతినిధులు సమావేశానికి వస్తే అధికారులు డుమ్మా కొట్టడం ఏమిటనీ ఎంపిటిసిలు తమ అవేదన వ్యక్తం చేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పంచాయతీ రాజ్ శాఖ వేసిన రోడ్డు దెబ్బతిన్నదని ఎంపి టిసిలు చెప్పారు. పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులకు దెబ్బ తిన్న రోడ్డుపై పిర్యాదు చేసినట్లు జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి చెప్పారు. రాయచోటి రోడ్డులో కొంత మేరకు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టారని మిగతా కాలువ నిర్మాణం చేపట్టేందుకు జిల్లా అధికారుల దృష్టికి సంబంధిత అధికారులు తీసుకెళ్లాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కోరారు. వేంపల్లెలోని గరుగువీధిలో ఉన్న పాత జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నడుస్తున్నదని అ ప్రాంతంలో ఎక్కువగా మహిళాలు, బాలికలు పాఠశాలకు, కళాశాలకు వెళ్లే సమయంలో పోకిరిలతో బాలికలు ఇబ్బందులు పడుతున్నట్లు ఎంపిటిసి పద్మా జయ లక్ష్మి చెప్పారు.
పోకిరిలతో మహిళలకు, బాలికలకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు పోలీసులు గస్తీ పెట్టాలని కోరారు. డిగ్రీ కళాశాల వద్ద పోలీసులను పెట్టి పోకిరులు లేకుండా చేస్తామని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి మెహతాబ్, ఎంపిడిఓ కుళాయమ్మ, వ్యవసాయ శాఖ ఎఓ శివశంకర్ రెడ్డి, సర్పంచులు వెంకట బయాపు రెడ్డి, మధు ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ సునీత, సూపరక వైజర్ స్వర్ణలతతో పాటు ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ జెంబోరీలో స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ప్రతిభ

**- విద్యార్థులకు మంత్రి మండిపల్లి, డీఈవోల అభినందనలు**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో గత నెల 22 నుండి 29 వరకు నిర్వహించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 19వ జాతీయ జెంబోరీలో పాల్గొని ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లు, విద్యార్థులను గురువారం ఉదయం మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డీఈవో సుబ్రహ్మణ్యంలు అభినం దిం చారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ – ఈ జాతీయ జెంబోరీలో నేపాల్, శ్రీలంక, సౌదీ అరేబియా దేశాలతో పాటు దేశ వ్యాప్తంగా దాదాపు 35 వేల మంది పాల్గొనగా, అన్నమయ్య జిల్లా నుంచి 62 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా కంటిన్జెంట్ లీడర్‌గా గుర్రంకొండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గురునాథరెడ్డి వ్యవహరించారన్నారు. జెంబోరీలో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, బ్యాండ్, క్యాంప్ ఫైర్, క్యాంప్ క్రాఫ్ట్, స్టేట్ గేట్, టెంట్ ఏర్పాటు, పైనీరింగ్, రంగోలి తదితర విభాగాల్లో జిల్లా విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభ కనబర్చి సర్టిఫికెట్లు సాధించినట్లు తెలిపారు. జెంబోరీ ముగింపు కార్యక్రమానికి గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఆశీర్వదించారని పేర్కొన్నారు. జెంబోరీ ముగిసిన అనంతరం గురువారం జిల్లాకు చేరుకున్న విద్యార్థులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డీఈఓ సుబ్రహ్మణ్యం లు ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... జాతీయ స్థాయి శిబిరంలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం, స్వయంకృషి, బృంద స్ఫూర్తి వంటి విలువలను ప్రత్యక్షంగా నేర్చుకున్నామని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో కలసి మెలసి, వారి సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు, జీవన విధానాలను తెలు సుకుంటూ సాంస్కృతిక మార్పిడిని ఆస్వాదిం చామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, స్కౌట్ మాస్టర్స్ నితిన్ రెడ్డి, ప్రేమ సాగర్, చిన బాబు, ఖాదర్ భాషా, గైడ్ కెప్టెన్లు నిర్మల ,లక్ష్మి ,తిరుమల దేవి, రేష్మ, వివిధ పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతాభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి







**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగిస్తామంటూ ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగిస్తూ ప్రభుత్వం గెజిట్ ను విడుదల చేయడాన్ని హర్షిస్తూ జిల్లా కేంద్రమైన రాయచోటిలో ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో థాంక్యూ సీఎం సార్ అంటూ భారీ ఎత్తున కృతజ్ఞతా ర్యాలీ, కృతజ్ఞతాభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. టిడిపి కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు, వ్యాపార వర్గాలతో కలిసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెక్ పోస్ట్ శివాలయం వద్ద నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞతాభినందన సభలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో అన్నమయ్య జిల్లాను అన్ని జిల్లాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా కేంద్రానికి రాయచోటి అనువైన ప్రాంతమని, నీటి సౌకర్యంతో పాటు మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. జిల్లా ఏర్పాటు కోసం సహకరించిన మంత్రివర్గ ఉప సంఘానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఏ రాజకీయ పార్టీ నిర్వహించలేని విధంగా ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ ముందుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞత తెలుపుతూ సభ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా భారీ స్థాయిలో జనం తరలి రావడం గొప్ప విషయం ఉన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల సహకారంతో రానున్న మూడున్నర సంవత్సరంలో జిల్లా కేంద్రమైన రాయిచోటి ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ప్రధమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

### వారు ట్యాగ్ సీఈఓలు కాదు..
# డీసీసీ బ్యాంక్ సీఈఓలు

**- ఇష్టానుసారంగా బైలాకు విరుద్ధంగా లోన్లు**
**- రైతుల నుండి అధిక మొత్తం లో కమిషన్లు**
**- చూసి చూడనట్టు సొసైటీ బ్యాంక్ ఉన్నతాధికారులు**







**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** అన్నమయ్య జిల్లా పరిధిలోని రాయచోటి నియోజకవర్గం అదేవిధంగా రాజంపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు మండలాల పరిధిలోని సహకార సొసైటీ పరిధిలో పనిచేసే ట్యాగ్ సీఈవోలు వారు బ్యాంక్ సీఈఓ లాగా వ్యవహరిస్తున్నారని రైతులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాల సంబంధించి అదేవిధంగా పలు రకాల లోన్ల భారీ మొత్తంలో పర్సంటేజీలు పశువులు చేస్తున్నట్లు ఆయా ప్రాంతాల్లోని రైతులు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా బైలాకు విరుద్ధంగా నాకు ఇష్టం వచ్చినట్లు లోన్లు చేస్తున్నట్లు తెలుస్తోంది దీంతో కొన్ని ప్రాంతాల్లోని రైతులు అన్న విధంగా తమకు కావలసిన పర్సంటేజ్ తీసుకొని, బైలాకు, విరుద్ధంగా కూడా లోన్లు చేస్తున్నట్లు కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఫ్యాక్ సీఈవోలపై దృష్టి సారించాల్సిన సహకార సొసైటీ బ్యాంక్ ఉన్నదా అధికారులు ఎలాంటి నిఘా ఉంచకపోవడంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు రానే వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత సహకార సొసైటీ బ్యాంకులకు సంబంధించి ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వారిపై దృష్టి సారించి అవినీతి అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఏయే మండలాల్లో ఎవరెవరు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్న వివరాలను రేపటి సూర్య వాస్తవం దిన పత్రికలో ప్యాక్ సీఈవోల పేర్లతో, వివరాలతో సహా ప్రచురించడం జరుగుతుంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

## పుల్లంపేట చెరువు పనులను

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పుల్లంపేట చెరువు, దానికి సంబంధించిన ఆనకట్టలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుల్లంపేట చెరువులోకి నీరు రావడానికి జరుగుతున్న పనుల గురించి ఇరిగేషన్ ఏఈఈ నాగేంద్ర నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. పుల్లంపేట చెరువుకి నీరు రావాలంటే గారాలమడుగు ఊరి దగ్గర ఉన్న అప్పారాజుపేట ఆనకట్ట దగ్గర నుండి పుల్లంపేట చెరువు వరకు కాలువ సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు ఉన్నదని ఈ కాలువ అక్కడక్కడ పూడిపోయి ఉన్న కారణంగా ఆ పూడికను తీసే పనులు జరుగుతున్నాయని కలెక్టర్కు వివరించారు. వాగులు వంకలు క్రాస్ అయ్యే దగ్గర, రోడ్డు క్రాస్ అయ్యే దగ్గర స్ట్రక్చర్స్ పనుల గురించి నివేదికను సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పుల్లంపేట మండలంలోని ఏ చెరువు కైనా నీరు వచ్చే మార్గాలు ఉంటే వాటిని పరిశీలించి అతి తక్కువ ధరలో వాటిని పునర్నిర్మాణం చేసి చెరువులను నింపవలసిందిగా కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. పుల్లంగేరు, పుల్లంగేరు పైన ఉన్న అన్ని ఆనకట్ల గురించి అలాగే చెరువుల గురించి, గొలుసుకట్టు చెరువులకు సంబంధించిన వివరాలు ఏఈఈ నాగేంద్ర నాయక్ జిల్లా కలెక్టర్కు వివరించారు. గొలుసుకట్టు చెరువులలో భాగంగా నూకనపల్లి ఆనికట్ట వద్ద ఉన్న కాలువ ద్వారా రాతి చెరువు, అనంత సముద్రం పెద్ద చెరువు, అనంత సముద్రం చిన్న చెరువు, వత్తలూరు చెరువు, ఆంజనేయ స్వామి బుగ్గ తర్వాత ఊట్కూరు చెరువుకు పుల్లంగేరు నీరు సరఫరా కావడం జరుగుతుందని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, పుల్లంపేట మండలం తాసిల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీవో కార్యాలయ శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ రాజశేఖర్, తదితరుల పాల్గొన్నారు.

# పెద్దమ్మవ్వ చల్లగా దీవించమ్మ..

**- భక్తాదులకు అన్నదాన కార్యక్రమం**





**పత్తికొండటౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** పట్టణంలోని కుమ్మరి వీధిలో వెలిసిన శ్రీ పెద్దమ్మ అవ్వ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా భక్తాదుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత పవిత్ర మైన పౌర్ణమి రోజున కుమ్మరి వీధి భక్తాదులు, ప్రజలు, నిర్వాహకులు ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయానికి విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు గావించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయం సమీపంలో భక్తులకు పూర ప్రజలకు పెద్దమ్మ అవ్వ తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి పౌర్ణమి అమ్మలగన్న అమ్మ పెద్దమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అనవాయితిగా వస్తుందని భవిష్యత్తులో కూడా పెద్దమ్మ ఆశీస్సులతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని కుమ్మరి వీధి ప్రజలు, ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## కాశినాయన ఆరాధన

# కార్యక్రమాలలో మా రెడ్డి లతా రెడ్డి





**లింగాల- సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** మహోన్నత మహిమాన్వితుడిగా అవధూత కాశినాయన పూజలం దుకుంటు న్నారని పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలం లింగాల గ్రామ సమీపంలో వనం బావి వద్ద శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన స్వామి ఆరాధన కార్యక్రమాలను పురస్కరించుకొని పులివెందుల టిడిపి ఇన్ఛార్జి బీటెక్ రవి సతీమణి పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన టువంటి కాశి నాయన పశుపాలన, ధాన్యోత్పత్తి మరియు ఆకలితో ఉన్నవారికి పిడికెడు అన్నం పెట్టడం పరమాత్ముని ఆదేశంగా భావించి అన్నదాన కార్యక్ర మాలను నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మారెడ్డి లతాకి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంలో విమర్శలు

# ప్రతి విమర్శలు ప్రతి పార్టీ నాయకులు చేస్తారు...

**- అసభ్యకర పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోం....**
**- బిజెపి నాయకులను వేధింపులకు గురి చేస్తే పార్టీ నుంచి బహిష్కరించాలి...**
**- రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు**



**రాయదుర్గం- సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** రాయదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది నాయకులు, కార్యకర్తలు తమను బిజెపి కార్యకర్తలు వేరే పార్టీలో ఉన్నప్పుడు ఏదో అన్నారని, అప్పుడు అలా అన్నారు ఇలా అన్నారు అంటూ రకర కాలుగా విమర్శిస్తూ తిడుతూ అవమానపరుస్తూ వేధిం పులకు గురి చేస్తూ రకరకాల పోస్టులు సోషల్ మీడి యాలో ఉన్నారని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి అన్నారు. చాలాసార్లు రెచ్చగొట్టడం కూడా చేస్తూ ఉన్నారు. రాజకీయంలో వేరువేరు పార్టీలలో ఉన్నప్పుడు ఒకరినొకరు విమర్శించుకోవడం లేదా రాజకీయంగా ఎదుర్కోవడం పరిపాటే కానీ పొత్తులో ఉన్నప్పుడు కలిసి పనిచేస్తున్నప్పుడు వాటిని వదులు కోవాలి. అలా కాకుండా రకరకాలుగా ద్వేషపూరితమైన అవమానకరమైన వేధింపులకు గురి చేసే విధంగా పోస్టులు పెట్టి వేధిస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గానీ లేదా జనసేన నాయకులు కానీ ఒకరికొకరు ఎన్నో రకాలుగా విమర్శించుకోవడం నిందించుకోవడం కూడా జరిగింది కానీ ఇప్పుడు పొత్తులో భాగంగా అందరూ కలిసి కలిసి పని చేసుకుంటూ ఉన్నారు. క్రింది స్థాయిలో అందరూ కూడా కలిసిమెలిసి లేదా కనీసం ఎవరికివారు తమ తమ పనులు చూసుకునే అవసరం ఉంది అలా కాకుండా ఉద్దేశపూర్వకంగా అవమానించడానికో లేదా వేధించడానికో ప్రయత్నం చేస్తే ఈ విషయాలను భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందన్నారు, పార్టీ జరుగుతుందన్నారు. రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు తగిన విధంగా స్పందించడం కూడా జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ నాయకులు తమ క్రింది స్థాయి కార్యకర్తలు సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెడుతున్నారో ఒకసారి దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది పదేపదే బిజెపి నాయకులను ఉద్దేశించి వేధింపులకు గురి చేసే విధంగా పోస్టులు పెడితే వారిపై తగు చర్యలు తీసుకోవాలి అవసరమైతే వారిని పార్టీ నుంచి బహి ష్కరించాలి.

వేధింపులు ఆపకపోతే గతంలో జరిగిన అనేక సంఘటనలను, అవసరాన్ని బట్టి అవకాశాన్ని బట్టి ఏ విధంగా ప్రవర్తించారో, ఏ విధంగా నిందించుకున్నారో ఏ విధంగా మాట మార్చుకున్నారు. ఏ విధంగా విడిపోయి ఏ విధంగా కలుసుకున్నారో దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవలసి వస్తుందని తెలియజేస్తున్నాం. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఓపికగా ఉన్నంత మాత్రాన చేతకాని వారిగా పరిగణించవద్దని తెలియ జేస్తున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలమైన మేము అన్ని రకాలుగా ధీటుగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# డీడీఓ కార్యాలయాల ఏర్పాటుతో పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత బలోపేతం


**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** జిల్లాలోని ప్రతి డివిజన్లో డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాల ఏర్పాటుతో పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాజంపేటలోని బోయినపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజంపేట టిడిపి ఇన్ఛార్జి జగన్మోహన్రాజు, రాజంపేట సబ్ కలెక్టర్ భావన లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1973లో ప్రారంభమైన పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామాలు, మండలాల అభివృద్ధికి కీలక పాత్ర పోషించిందని, ఈ అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర ఎంతో కీలకమన్నారు. నేడు డివిషనల్ డెవలప్మెంట్ కార్యాలయాల ఏర్పాటుతో పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకొచ్చిన ఈ వ్యవస్థీకృత మార్పుతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా రాజంపేట టిడిపి ఇన్ఛార్జి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుందని, డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం కార్యాలయాల ఏర్పాటుతో గ్రామాలు, మండలాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిపిఓ రాధమ్మ, రాజంపేట తాసిల్దారు పీర్ మున్ని, టిడిపి, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు





**పామిడి -సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** పామిడి పట్టాణంలోని అనఘా ఆత్రేయ దత్త పీఠం అర్చకులు అమరేంద్ర స్వామి గురువారం దత్త జయంతి వేడుకలు ఘనంగా చేపట్టారు. ఉదయం స్వామి కీ అమ్మవారి కి ప్రత్యేక అభిషేక పూజలు సర్వ దేవతలకు పూజలు చేశారు. శోభయ మనంగా అలంకరణ చేశారు. సామూహిక సత్య నారాయణ వ్రతం ఆచరించారు. వండలమంది భక్తులు పాల్గొన్నారు. పెద్దఎత్తున అన్నదానం చేశారు. శ్రీధర్, లక్ష్మీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేశారు.

# గుడ్ టచ్- బ్యాడ్ టచ్ ప్రేరణాత్మక అంశంపై అవగాహన సదస్సు



**పెంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 4:** ఆర్జీయూకేటి- ఆర్కె వాలీ ఎన్ఎస్ఎస్ యూనిట్-4 నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కార్యక్రమాలు గండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయ వంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్య క్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోటేశ్వరి మార్గదర్శకత్వంలో జరిగింది. ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, ఆటలు వంటి కార్య క్రమాలు నిర్వహించడంతో పాటు, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్, ప్రేరణాత్మక సందేశాలు వంటి అవగాహన మాటలు పంచుకున్నారు. అలాగే బోధన కోసం అవ సరమైన విజువల్చార్ట్స్ వంటిటీచింగ్ ఎయిడ్స్ తయారీలో కూడా సహాయ మందించారు. వాలంటీర్లు రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఆరోగ్య పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అదే విధంగా, సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులకు సైన్స్ ప్రాజెక్టుల



తయారీలో సహాయం చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలను పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్రబాబు గండి ఆలయ అధికారిలు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.

# లక్ష్య సాధనకు నిరంతరం కష్టపడాలి

**- విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ సూచన**





**కనేకల్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో కష్టపడాల్సి ఉంటుందని విద్యార్థి లోకానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. కనేకల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలన్న ఉన్నత లక్ష్యంతో తన కుమారుడు నారా లోకేష్ బాబుకు విద్యాశాఖ మంత్రి పదవినీ ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పగించానన్నారు. విద్యాశాఖలో నారా లోకేష్ బాబు అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. వాటి ఫలితంగా సామాన్య కుటుంబాల పిల్లలు మంచి విద్య అభ్యసించా కలుగుతున్నారన్నారు. పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన డ్రస్సులు, స్కూల్ బ్యాగులుతో పాటు పాఠశాలల్లో చదువుకునేందుకు చక్కటి వాతావరణం, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్యను అందరికీ అందిస్తే మంచి పౌరులుగా తయారవుతున్న ఉద్దేశం ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. విద్యలో నైపుణ్యత సాధించి డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్ లాంటి పోస్టులతో జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటారన్నది ఆయన ఉద్దేశమన్నారు. తద్వారా అందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు కల్పించాలని ఆయన సంకల్పించారు. జీవితంలో మీరు ఏమి కావా లనుకుంటున్నారో..? ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. దాన్ని సాధించడానికి నిరంతరం కష్టపడాలని గుర్తుచేశారు. చదువుకొనే పిల్లలు ముఖ్యంగా సెల్ఫోన్, టీవీ, ఇంటర్నెట్ లాంటి మాధ్యమాల జోలికి వెళ్లకూడదన్నారు. మీ లక్ష్య సాధనకు అవి ప్రతిబంధకాలుగా ఏర్పడతాయనీ ఎమ్మెల్యే ఉద్బోధించారు.

# కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**- సీపీఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి...**

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 4 :** కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గురువారం మండల కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయం నుండి స్థానిక ఆర్డివో కార్యాలయం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం సీనియర్ నాయకులు దస్తగిరి అధ్యక్షతన వహించగా సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంది పంటకు మద్దతు ధర ఎనిమిది వేల రూపాయలు కొనుగోలు చేస్తామని చెప్పి ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందని ఇప్పటికే పండించినటువంటి పంటకు టమోటా ఉల్లి పత్తి సజ్జా గిట్టుబాటు లేక రైతులు అప్పులు పాలయ్యారని కనీసం ప్రభుత్వం చెప్పినటువంటి 8 0000 రూపాయలతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిటి వెంకటరత్నమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కాశన్న, రైతు సంఘం మండల అధ్యక్షులు రాజుల కారప్ప,వ్యవసాయ కార్మిక సంఘం బూజులు, సికామని, డివైఎఫ్ఐ దుగ్గేన్న, మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు రంగస్వామి, ఆటో వర్కర్స్ నాయకులు శేఖర్, సంజీవ్, హమాలీ వర్కర్స్ నాయకులు ఉరుకుంద, నడిపి రంగన్న, ఆనంద్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రంగనాథ తదితరులు పాల్గొన్నారు.



